

నేడు పవిత్ర శుక్రవారం

మానవాళి కోసం జీసస్ ప్రాణత్యాగం చేసిన రోజు

- క్రైస్తవులు సంతాప దినంగా పాటించే గుడ్ ఫ్రైడే
- ఏసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- మూడో రోజైన ఆదివారం జీసస్ పునరుత్థానం
- ఈస్టర్ సండే పేరుతో ఉత్సాహంగా పండుగ

- 8లో

ఎలమంచిలిలో క్యాంపు రాజకీయాలు

చైర్‌పర్సన్ రమాకుమారిపై అవిశ్వాస నోటీసుతో మారుతున్న సమీకరణాలు

- గత నెలలో నోటీసుపై 19 మంది వైసీపీ కౌన్సిలర్లు సంతకాలు
- వీరిలో ఎనిమిది మంది తిరిగి చైర్‌పర్సన్ గూటికి రాక... ఊటీకి తరలింపు?
- మరో ఇద్దరు లేదా ముగ్గురు వస్తారని అంచనా
- ఈ నెల 22న అవిశ్వాస నోటీసుపై ప్రత్యేక సమావేశం
- తీర్మానం వీగిపోతుందని చైర్‌పర్సన్ వర్గం ధీమా



ఎలమంచిలి మునిసిపల్ కార్యాలయం



పిల్లా రమాకుమారి, చైర్‌పర్సన్

ఎలమంచిలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): **స్థానిక మునిసిపాలిటీలో క్యాంపు రాజకీయాలు ఊపందుకున్నాయి. వైసీపీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గకుండా వుండేందుకు చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి తెరవెనుక పావులు కదుపుతున్నారు. అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేసిన కౌన్సిలర్లలో సుమారు ఎనిమిది మందిని తమిళనాడులోని ఊటీకి పంపినట్టు తెలిసింది. చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారిపై అవిశ్వాసం ప్రకటిస్తూ వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు గత నెలలో ఇచ్చిన నోటీసుపై అధికారులు ఈ నెల 22వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో మునిసిపాలిటీ రాజకీయాలు వేడెక్కాయి.**



మునిసిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస నోటీసును కమిషనర్‌కు అందజేస్తున్న వైసీపీ కౌన్సిలర్లు (ఫైల్ ఫొటో)

ఎలమంచిలి మునిసిపల్ పాలక వర్గానికి నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఏకపక్ష విజయం సాధించింది. మొత్తం 25 వార్డులకు గాను 23 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. టీడీపీ, ఇండిపెండెంట్ ఒక్కో స్థానంలో విజయం సాధించారు. అప్పటికి కొద్ది నెలల ముందు టీడీపీ నుంచి వైసీపీలో చేరిన పిల్లా రమాకుమారిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. గత ఏడాది సాధారణ ఎన్నికల తరువాత రమాకుమారితో పాటు ఆమె సోదరుడు, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ వైసీపీని వీడి బీజేపీలో చేరారు. మునిసిపాలిటీలో మెజారిటీ కౌన్సిలర్లు వైసీపీకి చెందిన వారు వుండడంతో రమాకుమారిని పదవి నుంచి దించేయాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. అయితే ఎన్నిక జరిగిన నాలుగేళ్ల వరకు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు వీలులేకపోవడంతో గత నెల వరకు ఆగారు. తరువాత పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే నేతృత్వంలో వైసీపీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు సమావేశమై, చైర్‌పర్సన్ పదవి నుంచి రమాకుమారిని దించేయాలని, ఈ మేరకు మునిసిపల్ కమిషనర్‌లకు అవిశ్వాస నోటీసు అందజేయాలని తీర్మానించారు. అనంతరం 19 మంది సంతకాలతో నోటీసును తయారు చేసి గత నెల 26వ తేదీన వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఆ రైపు గుప్తా ఆధ్వర్యంలో కమిషనర్ ప్రసాదరాజుకు అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన ఈ నెల 22వ తేదీన నర్సీపట్నం ... మిగతా 8వ పేజీలో

ఉద్యాన పంటల విస్తరణ

జిల్లాలో ఈ ఏడాది కొత్తగా 5,657 హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యం

- అనువైన భూములు గుర్తింపు
- గ్రామ సభల ద్వారా సాగుదారుల ఎంపిక
- రాయితీపై మొక్కల పంపిణీ
- జిల్లాకు రూ.15కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- ఉద్యాన శాఖాధికారి జి.ప్రభాకరరావు



ప్రభాకరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి

అనకాపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచనున్నట్టు జిల్లా ఉద్యాన శాఖాధికారి జి.ప్రభాకరరావు తెలిపారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచాలన్న ఉద్దేశంతో జిల్లాలో ఖాళీగా ఉన్న 5,657 హెక్టార్లలో కొత్తగా ఉద్యాన పంటలను సాగు చేయించేందుకు ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. 2025-26 సంవత్సరంలో కన్వర్జెన్సీ మోడ్‌లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేందుకు ప్రభు త్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని తెలిపారు. ఉద్యాన శాఖతో పాటు వ్యవసాయ, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమ, డ్వామా, డీఆర్‌డీఏ శాఖల సమన్వయంతో ఉద్యాన పంటల సాగును పెంచనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం అమలులో ఉద్యాన, వ్యవసాయ, ఉపాధిహామీ పథకం అధికారులు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.

వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 40 వేల హెక్టార్ల భూములు ఖాళీగా ఉన్నాయని గుర్తించినట్టు తెలిపారు. ఉద్యాన పంటల సాగుకు అనుకూలమైన 5,657 హెక్టార్లలో ఈ ఏడాది పంటలు వేసేలా ప్రణాళిక అమలు చేయనున్నట్టు పేర్కొన్నారు. మే 15వ తేదీనాటికి ఆయా పంటల సాగు చేపట్టే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందన్నారు. మామిడి, జీడిమామిడి, జామ, నిమ్మ, కొబ్బరి, ఆయిల్‌పామ్, సపోటా, సీతాఫలం, మునగ, పూల తోటల సాగుకు ఆసక్తి చూపే రైతులను గుర్తిస్తామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించినట్టు ఆయన తెలిపారు. ఆయా రైతులకు రాయితీపై మొక్కలను అందిస్తామన్నారు. ఉద్యాన పంటల సాగుపై ఆసక్తి ఉన్న రైతులు గ్రామ సభలకు హాజరై తమ భూముల వివరాలను అందించి, పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి జి.ప్రభాకరరావు కోరారు.

తాడి గ్రామం తరలింపునకు చర్యలు

కలెక్టర్ విజయకృష్ణన్

- సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే పంచకర్ల వినతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, వేదికపై కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పరవాడ మండలంలో ఫార్మా సిటీ కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో ప్రధాన సమస్యలైన తాడి గ్రామం తరలింపు, పెద ముషిడివాడ ల్యాండ్ పూలింగ్‌పై ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే మాట్లాడుతూ, తమ గ్రామాన్ని తరలించాలని ఇరవై ఏళ్లగా గ్రామస్థులు పోరాటాలు, ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని, ఆయన స్పందిస్తూ తాడి తరలింపుపై నివేదిక తయారు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారని తెలిపారు. అదే విధంగా గత ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాడి గ్రామాన్ని తరలిస్తానని తాను కూడా హామీ ఇచ్చానని, అందువల్ల ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి తాడి గ్రామస్థులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, తాడి గ్రామ తరలింపుపై గతంలో జరిగిన సర్వేలో చేర్చిన లబ్ధిదారుల జాబితాను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నివేదికలు తయారు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. గత ఇరవై ఏళ్లల్లో లబ్ధిదారులు కూడా పెరిగారని, తాడి తరలింపుకు కేటాయించిన స్థలానికి సంబంధించి నివేదిక తయారు చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని అధికారులను కలెక్టర్ కోరారు. ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తాడి తరలింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పెదముషిడివాడ ల్యాండ్ పూలింగ్ విషయంలో నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ ఎస్‌డీసీ అనిత, ఆర్డీవోలు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకుంటానంటూ సెల్ టవర్ ఎక్కి హల్‌చల్

- వైసీపీ ప్రభుత్వంలో భూముల రికార్డులు మార్చేశారంటూ ఆరోపణ
- విచారణ జరిపి న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో కిందకు దిగిన వైనం

... వివరాలు మెయిన్‌లో

బాణసంచా కేంద్రం పేలుడులో

మరొకరి మృతి

- తొమ్మిదికి చేరిన మరణాలు



నాగరాజు మృతదేహం వద్ద విలపిస్తున్న కుమార్తె, కుమారుడు, కుటుంబసభ్యులు (ఇన్‌సెట్‌లో) జల్లూరు నాగరాజు (ఫైల్ ఫొటో)

కోటవురట్ల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో ఇటీవల జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిలో మరో వ్యక్తి మృతి చెందాడు. విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ కోటవురట్ల పంచాయతీ శివారు రాట్నాల పాలెం గ్రామానికి చెందిన జల్లూరు నాగరాజు(57) గురువారం ఉదయం చనిపోయాడు. దీంతో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది. బాణసంచా తయారీ కేంద్రంలో ఈ నెల 13వ తేదీన జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నాగరాజు మృతదేహాన్ని సాయంత్రం గ్రామానికి తీసుకువచ్చారు. దీంతో రాట్నాలపాలెంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇతనికి భార్య అప్పలనర్స, కుమారుడు అయ్యన్న, కుమార్తె మౌనిక వున్నారు. కుమారుడు అగ్రికల్చర్ డిప్లొమా, కుమార్తె నర్సింగ్ కోర్సులు చేశారు. నాగరాజు రెండేళ్ల నుంచి బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేస్తున్నాడు. భార్య కూలి పనులకు వెళుతుంది. వచ్చే అరకొర సంపాదనతోనే ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.

విద్యార్థులకు ఎక్స్‌పోజర్ విజిట్స్

ప్రాథమిక విద్యలో ప్రభుత్వం కొత్త కాన్సెప్ట్

- ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, పోలీసు స్టేషన్లు, పరిశ్రమల సందర్శన
- ఉద్యోగుల విధులు, సేవలు, వస్తువుల తయారీపై అవగాహన
- తొలి విడత ప్రతీ మండలంలో రెండేసి పాఠశాలలు ఎంపిక
- 10 మంది చొప్పున 240 మంది ఎక్స్‌పోజర్ విజిట్
- రేపటిలోగా సందర్శన పూర్తిచేయాలని అధికారులు ఆదేశం



కశింకోట మండలం బయ్యవరంలోని హెరిటేజ్ డెయిరీని సందర్శిస్తున్న ఏఎస్‌పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

నర్సీపట్నం, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక విద్యా విధానంలో ప్రభుత్వం సరి కొత్త ఒరవడికి నాంది పలికింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులను 'ఎక్స్‌పోజర్ విజిట్స్' పేరుతో సమీపంలోని బ్యాంకులు, సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అగ్నిమాపక కేంద్రాలు, పోలీస్ స్టేషన్లు, ప్రత్యేకత సంతరించుకున్న ప్రదేశాలకు తీసుకువెళ్లి... ప్రభుత్వ ఉద్యోగుల హోదాలు, వారి విధులు, అందిస్తున్న సేవల గురించి తెలియజేస్తున్నారు. తరగతి గదిలో పాఠాలు వినడంతో పాటు ఇటువంటి సందర్శనలకు విద్యార్థులను తీసుకువెళ్లి వివరించడం లన వాటి పట్ల అవగాహన, విజ్ఞానం పెరుగుతుందని కూటమి ప్రభుత్వం భావించి కొత్త కాన్సెప్ట్‌ని ప్రవేశ పెట్టింది. ప్రతి మండలం నుంచి రెండు పాఠశాలలను ఎంపిక చేసి పది మంది పిల్లలను ఎక్స్‌పోజర్ విజిట్‌కి తీసుకు వెళ్లాలని ఆదేశించింది. దీంతో జిల్లాలో 48 పాఠశాలలకు చెందిన 240 విద్యార్థులను ఎక్స్‌జర్ విజిట్‌కి తీసుకెళుతున్నారు. ఎంపిక చేసిన పాఠశాలల నుంచి విద్యార్థులకు శనివారంలోగా ఎక్స్‌పోజర్ విజిట్స్ పూర్తి చేయాలని ఎంఈవో-2లకు బాధ్యతలు అప్పగించారు. నర్సీపట్నం మండలం ఎరకన్నపాలెం ఎంపీపీ పాఠశాల, మునిసిపాలిటీ ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేశారు. గురువారం ఎరకన్నపాలెం స్కూల్‌కు చెందిన ఐదురుగు విద్యార్థులను హెచ్ఎం ఏవీ ప్రసాద్ తన కారులో వేములపూడి తీసుకువెళ్లారు. అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయం, గ్రామీణ బ్యాంకు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తీసుకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలు, ఉపయోగాల గురించి వివరించారు. ఇంకా మునగపాక, వి.మాడుగుల, కశింకోట, రాంబిల్లి, పరవాడ, మాకవరపాలెంలో ఎక్స్‌పోజ్ విజిట్స్ జరిగాయి. మాడుగుల హల్వా తయారు చేసే విధానం, కశింకోట మండలం బయ్యవరంలో హెరిటేజ్ డెయిరీ సందర్శన నిర్వహించారు. శనివారం మిగిలిన మండలాలలో ఎక్స్‌పోజర్ విజిట్స్ పూర్తి చేస్తారని విద్యా శాఖ అధికారులు చెప్పారు.

కోనాం సంతలో తగ్గిన చింతపండు ధర

గత వారంతో పోలిస్తే సగానికి పడిపోయిన రేటు

- ఎక్కువ సరకు రావడం, వర్షానికి తడవడంతో కొనుగోలుకు ఆసక్తి చూపని వ్యాపారులు
- ఇళ్లకు తీసుకెళ్లిపోయిన పలువురు రైతులు



కోనాం సంతలో అమ్మకానికి తెచ్చిన చింతపండు బుట్టలతో గిరిజనులు

చీడికాడ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనాం సంతలో గురువారం చింతపండు ధర ఒక్కసారిగా పడిపోయింది. గత వారంతో పోలిస్తే సగానికి తగ్గడంతో గిరిజన రైతులు తీవ్ర నిరాశ చెందారు. మధ్యాహ్నం 12 గంటల వరకూ వేచిచూసినా ఆశించిన ధర లభించక పోవడంతో పలువురు గిరిజనులు సంతకు తెచ్చిన చింతపండును తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. గత ఏడు వారాల నుంచి చింతపండు ధర పెరుగుతూ వుండడంతో ఈ వారం మరింత ఎక్కువ ధర లభిస్తుందన్న ఉద్దేశంతో పలువురు రైతులు పెద్ద మొత్తంలో చింతపండు తీసుకువచ్చారు. దీనికితోడు బుధవారం మధ్యాహ్నం ఆయా గిరిజన ప్రాంతాల్లో భారీ వర్షం పడడంతో చింతబొట్టలు తడిసిపోయారు. దీంతో చింతపండు పాడైపోతుందేమోనన్న ఉద్దేశంతో కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందూవెనుకా ఆలోచించారు. గత వారం 20 కిలోలు కావిడి రూ.1,600 నుంచి రూ.1,700 పలకగా, ఈ వారం అదే చింతపండు రూ.800 నుంచి రూ.900లకు పడిపోయింది. అయితే కోనాంకు సుదూరంలో వున్న హుకుంపేట, అనంతగిరి మండలాలకు చెందిన గిరిజనులు, వ్యాపారులు అడిగిన ధరకు చింతపండు విక్రయించారు. కోనాం సంతకు పది కిలోమీటర్ల పరిధిలో వున్న గ్రామాల రైతులు మాత్రం చింతపండు తిరిగి తీసుకువెళ్లిపోయారు.

మార్చురీలో సమస్యల కంపు

ఎన్టీఆర్ ఆస్పత్రి శవాగారంలో ఆరు ఫ్రీజర్లకు ప్రస్తుతం పనిచేస్తున్నది ఒక్కటే

- గుర్తుపట్టని మృతదేహాలను భద్రపరడానికి ఇక్కట్లు
- సాధారణ స్థితిలో ఉంచడంతో తీవ్ర దుర్వాసన
- పక్కనే ఉన్న ఆస్పత్రిలో ఇబ్బంది పడుతున్న రోగులు, సిబ్బంది

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి) **జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ విభాగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ఆధునీకరించేందుకు ఏళ్ల తరబడి నిధులు మంజూరు చేయకపోవడంతో పరిస్థితులు దుర్భరంగా మారాయి. మొత్తం ఆరు ఫ్రీజర్లకుగాను ప్రస్తుతం ఒక్కటి మాత్రమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నది.. మరొకటి ఎప్పుడు పని చేస్తుందో, ఎప్పుడు ఆగిపోతుందో తెలియని పరిస్థితి. మిగిలిన నాలుగు ఫ్రీజర్లు మరమ్మతులకు నోచుకోక మూలకు చేరాయి.**

అనకాపల్లిలోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆస్పత్రికి వివిధ ప్రాంతాల్లో ప్రమాదాల్లో చనిపోయిన, పోలీసు కేసులు నమోదైన మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలిస్తుంటారు. ఇంకా గుర్తు తెలియని మృతదేహాలను ఇక్కడ మార్చురీలో కొద్దిరోజులపాటు భద్రపర్చాల్సి ఉంటుంది. కానీ ఫ్రీజర్లు అందుబాటులో లేకపోవడంతో మృతదేహాలను భద్రపర్చడం ఇబ్బందిగా మారుతోంది. మార్చురీ విభాగంలో ఆరు ఫ్రీజర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఒక్కటి మాత్రమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నది. మరొకటి ఎప్పుడు పని చేస్తుందో, ఎప్పుడు ఆగిపోతుందో తెలియదు. మిగిలిన నాలుగు ఫ్రీజర్లు మరమ్మతులకు గుర్రై కొన్నేళ్లుగా మూలకు చేరాయి. మృతదేహాలను భద్రపరిచేందుకు తగినన్ని ఫ్రీజర్లు అందుబాటులో లేకపోవడంతో కొన్నిసార్లు మృతదేహాలను సాధారణ గదిలో వుంచాల్సి వస్తున్నది. దీంతో భరించేలేని దుర్గంధం వ్యాపిస్తున్నది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఆస్పత్రి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్చురీకి సమీపంలోనే ఇటీవల అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. దుర్గంధంతో ... మిగతా 8వ పేజీలో



ఎన్టీఆర్ ఆస్పత్రి



పనిచేయని ఫ్రీజర్‌పై మృతదేహం (ఫైల్ ఫొటో)

ఘనంగా గ్రామ దేవతల పండుగలు

రాంబిల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపట్నం, లోవపాలెం, కొండవారపాలెం గ్రామాల్లో గురువారం గ్రామ దేవతల పండుగలు ఘనంగా జరిగాయి. కొత్తపట్నంలో నూకాంబిక, లోవపాలెంలో బంగారమ్మ, కొండవారపాలెంలో దుర్గాలమ్మ అమ్మవార్లకు భక్తుల పూజలు చేశారు. ఆయా గ్రామాల్లోని భక్తులు అమ్మవార్లను దర్శించి, పసుపు, కుంకుమలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో పెదఉప్పలం, చినఉప్పలం, గుర్రాజుపేట, గుడివాడ, కొత్తపోలవరం, రేవుపోలవరం, బంగారమ్మపాలెం, గుర్రాజుపేట, ఎల్‌పీఆర్‌పేట గ్రామాలతో పాటు కాయిల్ పరిశ్రమలు, ఆక్వా సర్వీసులకు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో పాటు ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

చైన్ స్నాచింగ్ కేసు ఛేదించేందుకు పోలీసులు గాలింపు

ఎలమంచిలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సీహెచ్‌సీకి వెళ్లే రోడ్డులో మంగళవారం పట్టపగలు మహిళ మెడలో గుర్తు తెలియని దుండగులు బంగారు పుస్తెలతాడు అపహరించుకుపోయిన కేసును ఛేదించేందుకు పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. పట్టణ ఎస్ఐ సావిత్రి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు ఈ కేసును ఛేదించేందుకు ప్రధానంగా సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. దుండగులు ద్విచక్ర వాహనంపై వెళ్లిపోతున్న చిత్రాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ విషయంపై పట్టణ ఎస్ఐ సావిత్రిని అడుగ్గా.. ఈ కేసును ఛేదించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని, సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నామన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ఎలమంచిలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతు సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని రాణించాలని ఏడీఏ సమంత కోరారు. గురువారం వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో గ్రామ సహాయ సహాయకులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ, విత్తనాల సరఫరా, భూసార పరీక్షలు, మట్టి నమూనాలు సేకరణ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సుబ్రహ్మణ్యం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. మట్టి నమూనాల సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఓ మోహనరావు, వ్యవసాయ విస్తరణాధికారులు దేవుళ్లు, సూర్యనారాయణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

బైక్ నుంచి జారిపడిన మహిళ మృతి

నక్కపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని టోల్‌గేటు దాటిన తరువాత బైక్‌పై నుంచి జారిపడి తీవ్ర గాయాల పాలైన మహిళ గురువారం మృతి చెందింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మునగపాక మండలం ఒంపోలు గ్రామానికి చెందిన దివిలి వెంకటలక్ష్మి(46) తన కుమారుడితో బైక్‌పై కాకినాడ జిల్లా కత్తిపూడిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. బుధవారం సాయంత్రం తిరిగి వస్తుండగా నక్కపల్లి మండలంలో టోల్‌గేటు దాటిన తరువాత బైక్‌పై నుంచి వెంకటలక్ష్మి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు తెలిపారు. ఈ సంఘటనపై మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పెయింటర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా మణికంఠ

నక్కపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పెయింటర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా బండారు మణికంఠ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో శ్రీవెంకటేశ్వర పెయింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షుడిగా గుడాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా కర్రి సతీష్, కోశాధికారిగా బాడుగుల నానిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మణికంఠ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏషియన్ పెయింట్స్ డీలర్ దేవవరపు వెంకటరమణ, చేపల లోవరాజు, పేరిచర్ల సోమరాజు, సిరిపల్లి సింహాద్రి, మహబూబ్ సుభాన్ పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

పాయకరావుపేట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): వేట నిషేధ కాలంలో ఇచ్చే భృతిని రెట్టింపు చేసి మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని టీడీపీ జిల్లా కార్యదర్శి వంకా వెంకటరమణ అన్నారు. వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం రూ.10వేలు ఇస్తే ఈ ఏడాది కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంచిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు చేపట్టిన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు.

చేతులు మారుతున్న పంచాయతీ దుకాణాలు

- ఇతరులకు అద్దెకు ఇస్తున్న లీజుదారులు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- పేరుకుపోతున్న షాపుల అద్దె బకాయిలు
- 1వ షాపు లీజుదారుడు చెల్లించని అద్దె

పాయకరావుపేట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేటలో పంచాయతీ షాపులను పాడుకున్న లీజుదారుడు ఇతరులకు అధిక అద్దెలకు ఇస్తున్నారు. లీజుకు తీసుకున్న షాపులను ఇతరులకు ఇవ్వకూడదని నిబంధన ఉన్నా ఇక్కడ అమలు కావడం లేదు. అలాగే లీజుదారులు పంచాయతీకి చెల్లించాల్సిన అద్దెను నెలల తరబడి బకాయి పెడుతున్నారు.

పాయకరావుపేట పంచాయతీకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న రెండు షాపింగ్ కాంప్లెక్సుల్లో 15 దుకాణాలు ఉన్నాయి. వీటికి ప్రతి మూడేళ్లకు ఒకసారి వేలం పాటలు నిర్వహించాలి. అయితే గత దశాబ్దంన్నర కాలంగా వేలం పాటలు నిర్వహించకుండా మూడేళ్లకు ఒకసారి కొంతమేర పెంచి రెన్యువల్ చేస్తున్నారు. దీంతో పట్టణంలో వ్యాపారాలు



పంచాయతీ షాపులలో ఇటీవల వైన్ షాపు పెట్టిన దృశ్యం

పెరుగుతున్న రీతిలో పంచాయతీకి అద్దెల ఆదాయం పెరగడం లేదు. ఈ వ్యవహారంలో ప్రతి మూడేళ్లకు పెద్ద మొత్తంలో చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా పంచాయతీ దుకాణాల వేలం పాటలో పాడుకున్నవారు మాత్రమే వ్యాపారాలు నిర్వహించాలని పక్కా నిబంధన ఉన్నప్పటికీ అత్యధికులు ఇతరులకు వేల రూపాయలకు అద్దెకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చిత్రమందిర్ థియేటర్ ఎదురుగా ఉన్న పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఒక దుకాణంలో ఇటీవల మద్యం షాపు ఏర్పాటు చేయడం ఇందుకు నిదర్శనం. ఇదిలా ఉంటే షాపుల లీజుదారులు పంచాయతీకి చెల్లించాల్సిన అద్దె కూడా పలువురు నెలల తరబడి బకాయి పెడుతున్నారు. చిత్రమందిర్ థియేటర్ ఎదుట ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లోని పలు షాపుల లీజుదారులు నెల నుంచి సంవత్సరం వరకు అద్దె బకాయి పెట్టగా, 1వ షాపు యజమాని ఏకంగా నాలుగేళ్ల నుంచి అద్దె చెల్లించడం లేదని తెలుస్తోంది. అయినా పంచాయతీ అధికారు కనీసం పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాయకరావుపేటలో పంచాయతీ దుకాణాలకు వేలం పాటలు నిర్వహించి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులను వివరణ కోరగా.. గత కొంతకాలంగా పంచాయతీ షాపులకు వేలం పాటలు నిర్వహించకుండా మూడేళ్లకు ఒకసారి అద్దెను కొద్దిగా పెంచి మరలా వారికే షాపులను రెన్యువల్ చేయడం జరుగుతోందని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో భూములు అన్యాక్రాంతం

- అధికారులు, నేతలకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- సెల్ టవర్ ఎక్కిన లంకధర్మవరానికి చెందిన వ్యక్తి
- తహసీల్దార్ హామీతో దిగి వచ్చిన వ్యక్తి
- మధ్యాహ్నం గ్రామంలో తహసీల్దార్ పర్యటన

అచ్యుతాపురం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ సాగులో ఉన్న తాతముత్తాతల భూములను తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అప్పటి తహసీల్దార్ అన్యాయం చేశారని వెదురువాడ పంచాయతీ లంకధర్మవరానికి చెందిన లంక హరనాగ శంకరరావు ఆరోపించారు. గురువారం స్థానిక మండల కాంప్లెక్స్‌లో గల బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. దీంతో తహసీల్దార్ వరహాలరావు ఆయనతో సెల్‌లో మాట్లాడారు. విషయం తనకు చెబితే న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో శంకరరావు కిందకు దిగి తహసీల్దార్‌కు ఆధారాలతో సహా పూర్తి వివరాలను చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారుల అండతో వైసీపీ నాయకులు రికార్డులు తారుమారు చేసి తమ ముత్తాతల నుంచి సాగు



లంకధర్మవరంలో విచారణ చేస్తున్న తహసీల్దార్ వరహాలరావు

భూములను విక్రయించారని శంకరరావు వివరించారు. తమకు జరిగిన అన్యాయాన్ని రెవెన్యూ అధికారులకు, నాయకులకు మొర పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని వివరించారు.

లంక ధర్మవరంలో పర్యటించిన తహసీల్దార్

లంక ధర్మవరం భూవివాదంలో తహసీల్దార్ వరహాలరావు గురువారం మధ్యాహ్నం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. భూహక్కుదారులతోపాటు గ్రామస్థులు సర్వే నంబర్లతో సహా తహసీల్దార్‌కి వివరించారు. రికార్డులను తారుమారు చేసి విక్రయించి, బ్యాంకుల్లో అప్పులు తెచ్చేశారని చెప్పారు. రోడ్డు, కాలువతోపాటు పక్క సర్వే నంబర్ల భూమిని చూపించి విక్రయించారని తెలిపారు. దీంతో తహసీల్దార్ వరహాలరావు స్పందించి రికార్డులను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని, విచారణ చేయాలని వీఆర్వో శశిని ఆదేశించారు. అలాగే పలు సర్వే నంబర్ల భూములకు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి విక్రయించారని రైతులు తెలిపారు. తాము శాశ్వత గృహాలు నిర్మించుకొని, భూముల్లో సాగు చేసుకుంటుంటే కోర్టు ద్వారా నోటీసులు ఇప్పించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. లంకధర్మవరంలో క్షేత్రస్థాయి పరిశీలనలో ఇరు వర్గాలు పాల్గొనాలని తహసీల్దార్ ఆదేశించినప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న జాగారపు కన్నబాబు హాజరుకాలేదు. కన్నబాబు అందుబాటులో లేనందున తాము హాజరయ్యామని బంధువులు తెలిపారు. ఒక వర్గం రికార్డులు చూపారని, మీరు కూడా రికార్డులు పట్టుకొని శుక్రవారం ఉదయం తమ కార్యాలయానికి రావాలని కన్నబాబు బంధువులను తహసీల్దార్ ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో నాయకులు గొర్లె నూకరాజు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 17, (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పలు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. అచ్యుతాపురం మండలంలో వెదురువాడ పంచాయతీ పరిధిలోని పూడి ఆర్అండ్ఆర్ పునరావాస కాలనీలో పదేళ్లుగా ఉన్న తాగునీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. గ్రామం లోని నీటిలో అత్యధిక టీడీఎస్ శాతం ఉండడంతో తాగడానికి పనికి వచ్చేది కాదు. గ్రామస్థులు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో స్పందించిన ఆయన సెజ్ పరిధిలో గల ఇమిరీస్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సీఎస్ఆర్ నిధులతో ఆర్ఓ ప్లాంటును ఏర్పాటు చేయించారు. గురువారం ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.ఇమిరీస్ కంపెనీ ఎండీ ఎం.కొండలరావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలం రమణ(బీపీ రమణ), గ్రామ పెద్దలు వాసు, రెడ్డి శ్రీను, రాజాన భాస్కర్ పాల్గొన్నారు.

ఎల్లారమ్మకు ఎమ్మెల్యే పూజలు

అచ్యుతాపురం: మండలంలోని దుప్పితూరులో ఎల్లారమ్మ పేరంటాలకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారమ్మ పేరంటాల ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం గ్రామస్థులు ఘ



పూడి కాలనీలో ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

నంగా జరుపుతారు, ఉదయం నుంచి పసుపు, కుంకుమలతో పేరంటాలను పూజిస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశంశెట్టి శంకరరావు, బైలపూడి శ్రీరామదాసు, డీవీ రమణ తదితరులు పాల్గొన్నారు. కాగా మార్గమధ్యంలో నిర్మాణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. నాణ్యతా లోపం లేకుండా నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

పలు గ్రామాల్లో చెరువులు ప్రారంభం

రాంబిల్లి: మండలంలోని కృష్ణంపాలెం, జడ్.చింతువా, లాలంకోడూరు, రజాల గ్రామాల్లో సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేసిన చెరువులను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ సీఎస్ఆర్ నిధులు రూ.85 లక్షలతో చెరువులను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కూటమి నేతలు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులను సత్కరించారు. కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ఏజీఎం మౌనిక చటర్జీ, సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్) రమేష్‌కుమార్, మేనేజర్ శ్రీజిత్‌టీవీ, చిత్రాడ విజయభాస్కర్, అంబుజా సిమెంట్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మహేంద్ర వాద్వాని, ప్రాజెక్టు డైరెక్టర్ కె.అనీల్‌కుమార్, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు వి.దిన్‌బాబు, పప్పల నూకన్నదొర, కృష్ణంపాలెం మాజీ సర్పంచ్ కశిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

అలాగే మండలంలోని మామిడివాడలో ఇమెరీస్ కంపెనీ సహకారంతో నిర్మించిన బస్‌షెల్టర్, సోలార్ లైట్లను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి.మహేష్, సన్యాసిరావు, ఎంపీటీసీ సభ్యుడుఅల్లవరపు నాగేశ్వరరావు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గణితం ప్రతిభా పరీక్ష విజేతలకు బహుమతులు

నక్కపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదబొదిగల్లం హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన గణితం ప్రతిభా పరీక్షలో విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను హెచ్ఎం సీహెచ్.సత్యనారాయణ, రాజ్ కమల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయరాం ఎర్రమిల్లి, వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్ అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు ఆచార్యులు, ఫాల్గుణరావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని ధర్మవరం అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో గురువారం రాజ్ కమల్, వింగ్స్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో గణితంపై ప్రతిభా పోటీలు నిర్వహించారు. విజేతలకు ఫౌండేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వింగ్స్ ఫౌండేషన్ సెక్రటరీ ఎం జయప్రకాష్, పాఠశాల హెచ్ఎం బి. శ్రీనివాసరావు, టీడీపీ నేత బండి నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు గారా ప్రకాశ్ పాల్గొన్నారు.

ఎలమంచిలిలో..

పట్టణంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన గణితం ప్రతిభా పరీక్షల్లో విజేతలకు గురువారం ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. రాజ్‌కమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు గణితంపై పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల విజేతలకు ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా



నక్కపల్లిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం

బహుమతులతోపాటు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ జయప్రకాష్, హెచ్ఎం. హిమబిందు, ఉపాధ్యాయులు రజిని, కుమారి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం

- గ్రామ సభలో సర్పంచ్ గారా ఉషశ్రీ

పాయకరావుపేట, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): పంచాయతీలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని పాయకరావుపేట సర్పంచ్ గారా ఉషశ్రీ అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామసభలో ప్రజలు తెలియజేసిన సమస్యలను నిధుల లభ్యతను అనుసరించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ పంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకునివెళ్లి నిధులు మంజూరుకు తమ వంతు కృషిచేస్తామని తెలిపారు. అంతకు ముందు గ్రామ సభకు హాజరైన పలువురు సమస్యలు తెలియజేశారు. అలాగే డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి సర్పంచ్ గారా ఉషశ్రీ, పెదిరెడ్డి చిట్టిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శివరామ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, పెంకే గోవిందు, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కర్రివానిపాలెంలో గురువారం నిర్వహించిన కనకమహాలక్ష్మి జాతరకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి అమ్మవారికి మహిళలు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలో నేలవేషాలతో అమ్మవారి ఊరేగింపు పెద్దఎత్తున సాగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద మధ్యాహ్నం, రాత్రి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. జాతరను పురస్కరించుకొని పలు ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.



కర్రివానిపాలెంలో భక్తులతో కిటకిటలాడుతున్న కనకమహాలక్ష్మి ఆలయం

చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

పాయకరావుపేట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): వివిధ రైళ్లలో చోరీలకు పాల్పడిన వ్యక్తిని తుని ప్రభుత్వ రైల్వే పోలీసులు పట్టుకుని అతడి నుంచి రూ.80వేలు విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గురువారం తుని ప్రభుత్వ రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాసరావు అందజేసిన వివరాలిలా ఉన్నాయి. తమ స్టేషన్ కానిస్టేబుల్ శేఖర్ శివాజి, ఆర్పీఎఫ్ ఏఎస్ఐ గోవిందరావు సిబ్బందితో తుని రైల్వే స్టేషన్‌లో ఇటీవల విస్తృత తనిఖీలు నిర్వహించారు. అన్నవరం నుంచి ఎలమంచిలి రైల్వే స్టేషన్ల మధ్య వివిధ రైళ్లలో ప్రయాణికులతోపాటు వివిధ రైల్వే స్టేషన్లలో దొంగతనాలకు పాల్పడిన ఎలమంచిలి మండలం రేగుపాలెం గ్రామానికి చెందిన షేక్ యాసిన్‌బాబాను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. అతడి నుంచి నాలుగు గ్రాముల బంగారం వస్తువులు, రెండు సెల్‌ఫోన్లు, రూ.10వేల నగదు కలిపి రూ.80 వేలు విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు తుని రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.



తుని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, బంగారం వస్తువులు, నగదు

'కూటమి ప్రభుత్వంతోనే దళితుల అభివృద్ధి'

పాయకరావుపేట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి):ఎస్సీ వర్గీకరణకు ఆమోదంతో రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని సీఎం చంద్రబాబునాయుడు మరోమారు నిరూపించారని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియంకేరి అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన విధి విధానాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు దళితులందరికీ సమన్యాయం చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ తీసుకున్న నిర్ణయానికి దళితులంతా కట్టుబడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంపల చినరాజు, ఏడిద సురేష్, గంపల సుబ్బారావు, నలికే చినవెంకటరమణ, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఇందుగపల్లి తాతబ్బాయి, నలికే గోవిందరావు, సీకోలు కొండబాబు, ఎమ్మిలి దుర్గాప్రసాద్, బంగారి లక్ష్మణ్, కూండ్రపు రాజు, కుంచె ప్రసాద్, గంపల రాంబాబు, బి.సతీష్ పాల్గొన్నారు.

సర్కారు బడిలో చేరాలని విద్యార్థులు ర్యాలీ



మునగపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, టీచర్లు

మునగపాక, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు సర్వ సౌకర్యాలను ఉచితంగా అందజేస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ గురువారం స్థానిక జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు మాట్లాడుతూ సర్కారు బడిలో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, ట్యాబ్‌లు, భోజనం వంటి అనేక పథకాలను అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట

- మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం



సమావేశంలో మాట్లాడుతున్న నాగభూషణం

మునగపాక, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం దళితుల హక్కులను కాలరాస్తే, కూటమి ప్రభుత్వం వారి ప్రగతికి పెద్దపీట వేస్తోందని ఏపీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం తెలిపారు. స్థానిక దళిత కాలనీలో గురువారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప కులాలు వర్గీకరణతో ఎంతో మేలు చేకూరుతుందన్నారు. చంద్రబాబునాయుడు అనుభవం కలిగిన నాయకుడు కావడంతో అన్ని వర్గాల ప్రజలు బాగోగులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సమావేశంలో బీలా లక్ష్మణరావు వై.నరేశ్, డి.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లలో ఏసీఎం మందు పిచికారీ

మునగపాక, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా వంటి కీటక జనిత వ్యాధుల నివారణలో భాగంగా ఇంటింటికి ఏసీఎం మందు పిచికారీ చేస్తున్నామని చూచుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్తేరు రాణి తెలిపారు. మండలంలో గంటవానిపాలెంలో గురువారం పిచికారీ జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.వెంకటలక్ష్మి, సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది లక్ష్మణ్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చూచుకొండ, గణపర్తిల్లో రథయాత్ర

మునగపాక, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో శారదా నదీ పరివాహక గ్రామాల్లో శ్రీరామ రక్ష రథయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. చూచుకొండ గ్రామంలో గురువారం ఎలమంచిలి పురపాలక సంఘం చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ప్రారంభించారు. రథయాత్రలో కోలాటాలు, భజనలు, కీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిరోజూ భక్తులకు ప్రసాద వితరణ, 200 మంది వలంటీర్లకు భోజనం విశాఖ డెయిరీ అందిస్తోంది.

అంగన్‌వాడీ సరకులను పరిశీలించిన బీజేపీ నేతలు



అంగన్‌వాడీలో సరుకులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

నక్కపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డీఎల్.పురం హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని బీజేపీ నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టే భోజనాన్ని రుచి చూశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం కోసం అందజేస్తున్న సరుకులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుద్దాల నాగమణి, బీజేపీ మండల అధ్యక్షుడు పోలినాటి నానాజీ, ఉపాధ్యక్షుడు జి.నానాజీ, మండల మహిళా అధ్యక్షురాలు ఆరుగుల సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

ఏటికొప్పాక హస్తకళల స్టాల్‌ను పరిశీలించిన సీఎం



ఏటికొప్పాక కళాకారుడితో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

ఎలమంచిలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో 16వ ఆర్థిక సంఘం పర్యటన సందర్భంగా బెర్మ్ పార్కులో ఏర్పాటు చేసిన ఏటికొప్పాక హస్తకళల స్టాల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌కు వచ్చారని, గణతంత్ర వేడుకల్లో ఏపీ శకటం విషయాన్ని ప్రస్తావించి ముఖ్యమంత్రి అభినందించారని హస్త కళాకారుడు గొర్సా సంతోష్ తెలిపారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ఎలమంచిలి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాకివాని వీధిలో గురువారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాంలో పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో సామగ్రి ఆహుతయ్యింది. బాధితుడు యర్రంశెట్టి సురేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి పూరిల్లులో నివాసం ఉంటున్నాడు. తెల్లవారు జామున కుటుంబ సభ్యులతో ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో అందరూ బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకోగలిగారు. మంటలను ఆర్పేందుకు స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. ఇంటిలో వస్తు సామగ్రితోపాటు తన బావకు సుస్తీ చేయడంతో వైద్య చికిత్స నిమిత్తం ఉంచిన నగదు కాలిపోయిందన్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని సురేష్ కోరారు.

ట్రిపుల్ డ్రైవింగ్ నేరం

మునగపాక, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ డ్రైవింగ్ చేయడం నేరమని స్థానిక ఎస్ఐ పి.ప్రసాదరావు అన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్‌తో పట్టుబడిన యువకులకు, వారి తల్లిదండ్రులకు గురువారం పోలీసు స్టేషన్ వద్ద కౌన్సెలింగ్ ఇచ్చారు. అపరాధ రుసుం కూడా విధించామన్నారు. అర్ధరాత్రి ఆకతాయి చేష్టలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

ఈడీ చార్జిషీట్‌లో అక్రమంగా సోనియా, రాహుల్ పేర్లు

▸▸ కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం ▸▸ ఐటీ కార్యాలయం వద్ద ధర్నా



ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చార్జిషీట్‌లో చేర్చినందుకు నిరసనగా ఆ పార్టీ నాయకులు గురువారం ఇక్కడి ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ సోనియా, రాహుల్ పేర్లను అక్రమంగా చార్జిషీట్‌లో చేర్చారని ఆరోపించారు. స్వాతంత్ర్యానికి ముందు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరికొంత మందితో కలిసి నేషనల్ హెరాల్డ్ పత్రికను స్థాపించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటిష్ వారిపై దేశ ప్రజల గొంతుగా పత్రిక పనిచేసిందన్నారు. కక్షతోనే సోనియా, రాహుల్‌లను రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఘోర ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లపురెడ్డి కోటేశ్వరరావు, పడాల కొండలరావు, రాజుల నాయుడు, బి.కిశోర్, బి.బాలమురళీ, ఏసురాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

26న అనకాపల్లిలో హనుమాన్ శోభాయాత్ర

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఈనెల 26వ తేదీన హనుమాన్ శోభాయాత్ర జరగనుందని యాత్ర కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా రహదారులను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఆర్ఐ రమణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆ రోజు సుంకరమెట్ట జంక్షన్ నుంచి కొత్తూరు జంక్షన్ వరకు శోభాయాత్ర సాగుతుందన్నారు. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని చెప్పారు. శారదా నది ఒడ్డున గల వినాయక ఘాట్ నుంచి హనుమాన్ హారతితో కార్యక్రమం ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అనకాపల్లిలోని రహదారులు, వినాయక ఘాట్, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి.నాగబాబు, ఎ.బాబు, ఆడారి రాజు, రేబాక మధు, ఆడారి కుమారస్వామి, కొండలరావు, హిందూ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బైపాస్ జంక్షన్‌లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి



జీవీఎంసీ ఆర్ఐకి వినతి పత్రం అందిస్తున్న కమిటీ సభ్యులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి బైపాస్ జంక్షన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో సభ్యులు గురువారం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ జంక్షన్‌లో ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ బస్సులు నిలిపే ప్రదేశంలో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం ఆరుబయట వేచి ఉంటున్నారన్నారు. వెంటనే బస్ షెల్టర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డీపీటీవో కార్యాలయ ఏవో వెంకటేశ్వరరావును కోరారు. అలాగే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వినకోట నీలేష్ గుప్తా, పట్నాల కృష్ణమోహన్, రొబ్బి మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీల్లో ప్రవీణ్‌కుమార్ ప్రతిభ



ప్రవీణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న జిమ్ ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా గుడివాడలో ఈ నెల 13వ తేదీన ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లాల బెంచ్ ప్రెస్ పోటీల 59 కిలోల విభాగంలో ఇళ్ల ప్రవీణ్‌కుమార్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గురువారం అవినాష్ జిమ్ చైర్మన్ ఐఆర్ గంగాధర్ ఆధ్వర్యంలో ప్రవీణ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిమ్ మేనేజర్ గొర్లి స్వామిగౌడ్, అవినాష్, బుద్ధ గణేశ్, పి.సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఘనంగా దుర్గమాంబ పండుగ



పరవాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : రావాడ పంచాయతీ పరిధి దర్మారాయుడుపేటలో దుర్గమాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి అమ్మవారికి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, నాయకులు కోన రామారావు, జమ్ముల అశోక్, కోన రామునాయుడు తదితరులు దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను గ్రామ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయం వద్ద అనుపోత్సవం జరిపారు. అలాగే కలపాక పంచాయతీ పరిధి మూలస్వయంభూవరంలో దుర్గమాంబ అమ్మవారి పండుగను అత్యంత వైభవోపేతంగా జరిగింది. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. సాయత్రం అమ్మవారిని ఘటాలను ఊరేగించి, అనుపోత్సవం నిర్వహించారు. రాత్రికి ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అమృతపురంలో అమ్మవార్ల అనుపోత్సవం

సబ్బవరం, ఏప్రిల్ 17 : అమృతపురంలో బంగారమ్మ, మంచాలమ్మ అమ్మవార్ల అనుపోత్సవాన్ని గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి అమ్మవార్ల ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సాయంత్రం తప్పెటగుళ్లు, కోలాటం, సాముగరిడీ, బాణసంచా కాల్పుల నడుమ అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించిన అనంతరం అనుపోత్సవాన్ని చేపట్టారు. అమ్మ వార్లను టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ తనయుడు గండి వంశీదీప్, గ్రామ పెద్దలు గండి ముత్యాలనాయుడు, భైలపూడి రామారావు, సింగంపల్లి శ్రీనివాసరావు, రమణబాబు పాల్గొన్నారు.

చెప్పడం వీరి వంతు.. పెడచెవిన పెట్టడం వారి తంతు..

▸▸ లక్ష్మీనారాయణనగర్ స్కేటింగ్ పార్కుకు వెళ్లే మార్గంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానం

▸▸ కాలువకు అవుట్‌లెట్ లేక మురుగు తిష్ఠ ▸▸ అవస్థలు పడుతున్న నివాసితులు ▸▸ పట్టించుకోని జీవీఎంసీ అధికారులు



లక్ష్మీనారాయణనగర్‌లో స్కేటింగ్ పార్కుకు వెళ్లే మార్గం



కాలువలో మురుగు తిష్ఠ

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రింగు రోడ్డుకు ఆనుకొని ఉన్న లక్ష్మీనారాయణనగర్‌లో స్కేటింగ్ పార్కుకు వెళ్లే మార్గంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. కాలువకు అవుట్‌లెట్ కల్పించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు పలుమార్లు జీవీఎంసీ అధికారులకు విన్నవించినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో పలు కుటుంబాలు నివాసముంటున్నాయి. డ్రైనేజీ ఉన్నప్పటికీ నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు, వర్షాలు కురిసినప్పుడు కాలువలో ఉండాల్సిన మురుగు రోడ్లపైకి చేరి తిష్ఠ వేస్తోంది. ఫలితంగా ఓ వైపు దుర్వాసన, మరో వైపు దోమల బెడదతో అంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీన కోట్నీవీధిలో 'ఆంధ్రజ్యోతి' చేపట్టిన చర్చా వేదికలో కూడా ఈ డ్రైనేజీ వ్యవస్థ గురించి ఆ ప్రాంతవాసులు జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. కానీ వారు 'అదిగో చేస్తాం... ఇదిగో చేస్తామం.' అంటూ కాలయాపన చేస్తున్నా సమస్యకు మాత్రం మోక్షం లభించడం లేదు. పూడుకుపోయిన కాలువ వద్ద మట్టిని తొలగించి సుమారు వంద అడుగుల దూరంలో రింగురోడ్డుకు ఆనుకొని ఉన్న డ్రైనేజీకి కాలువలో ఉన్న మురుగును మళ్లిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అక్కడివారంతా సూచిస్తున్నారు. ఈ చిన్నపాటి పనులు కూడా అధికారులు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండడం వల్ల స్కేటింగ్ పార్కుకు వచ్చే వారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి తక్షణమే కాలువ పనులు చేపట్టాలని అంతా కోరుతున్నారు. ఈ సమస్యను జీవీఎంసీ డీఈ గోపాలకృష్ణ వద్ద ప్రస్తావించగా, అవుట్‌లెట్ నిర్మాణానికి అవసరమయ్యే అంచనాలను తయారు చేశామని చెప్పారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు.



అధ్వానంగా ఉన్న కాలువ

కూటమి ప్రభుత్వంలో కుగ్రామాలు సైతం అభివృద్ధి

▸▸ సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కొణతాల



బుచ్చెయ్యపేటలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కొణతాల, తదితరులు

కశింకోట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బుచ్చెయ్యపేటలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. వాటిని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో కుగ్రామాలు సైతం అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.వి.రవి కుమార్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇదిలావుంటే, బయ్యవరం జాతీయ రహదారిని ఆనుకొని అటవీ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శారదా వనాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా వన్యప్రాంతం మొత్తం కాలినడక పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఫాం పాండ్, వాకింగ్ ట్రాక్, బొటానికల్ గార్డెన్, వివిధ రకాల మొక్కల నర్సరీలను అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంటక అటవీ శాఖ అధికారులు, కూటమి నాయకులు ఉన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య'



ఇంటింటికీ వెళ్లి చదువు ప్రాధాన్యం వివరిస్తున్న ఉపాధ్యాయులు

కశింకోట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి డీపీఎన్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆర్.వి.అప్పారావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం పలువురి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందుతుందని, పుస్తకాలు, బూట్లు, బ్యాగులు తదితరాలు ఉచితంగా అందిస్తారని వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.నాగేశ్వరరావు, ఎ.రవి, పి.వి.ఆర్.ప్రభాకర్, బి.ఆనంద్, ప్రసాద్, శేషకుమారి, అప్పారావు, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

బవులవాడలో క్వారీ కార్మికుల సమ్మె విరమణ



చర్చల వివరాలు వెల్లడిస్తున్న మోహనరావు

తుమ్మపాల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : బవులవాడలో గత పదహారు రోజులుగా నిర్వహిస్తున్న క్వారీ కార్మికుల సమ్మె గురువారం ముగిసింది. ఈ సందర్భంగా క్వారీ, క్రషర్స్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు మాట్లాడుతూ అనకాపల్లి మండలంలో క్వారీ కార్మికుల డిమాండ్లకు యాజమాన్యాలు అంగీకరించినట్టు చెప్పారు. క్వారీల్లో డ్రిల్లింగ్ చేసే కార్మికులకు వేతనాలు పెంచారన్నారు. కార్మికుల డిమాండ్లను యాజమాన్యాలు అంగీకరించి రెండున్నర సంవత్సరాల పాటు ఒప్పందాన్ని కొనసాగించేందుకు అంగీకరించినట్టు వివరించారు. దీంతో యథావిధిగా క్వారీ కార్మికులు శుక్రవారం నుంచి విధుల్లోకి చేరుతారన్నారు. ఈ కార్యక్రమంలో క్వారీ, క్రషర్స్ కార్మిక సంఘం నాయకులు సేనాపతి అప్పలనాయుడు, చింతల రమేష్, సేనాపతి సూరిబాబు, ముమ్మిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల హైస్కూల్‌లో కళా వేదిక ప్రారంభం



కళా వేదిక నిర్మించిన దాతలను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

తుమ్మపాల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుమ్మపాల గ్రామానికి చెందిన సూరిశెట్టి బాబూరావు దంపతులు వారి కుమారుడు తారకరామ జగన్ ప్రసాద్ జ్ఞాపకార్థం నిర్మించిన కళా వేదికను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సదరు దంపతులు మాట్లాడుతే విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం గ్రామ పెద్దలు బాబూరావు దంపతులను ఘనంగా సత్కరించారు. హెచ్ఎం శంకర్రావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెతకంశెట్టి బలరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రసవాల సమయాల్లో అప్రమత్తంగా ఉండాలి

▸▸ పీహెచ్‌సీ వైద్యుల సమీక్ష సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శాంతిప్రభ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శాంతిప్రభ

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ శాంతిప్రభ హెచ్చరించారు. గురువారం ఇక్కడి తన కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. జనవరి నుంచి మార్చి నెల మధ్య సంభవించిన మాతృ మరణాలు, శిశు మరణాలపై శ్రీరామపురం, తురకలపూడి, మాకవరపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ చంద్రశేఖర్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాల కోసం ఉపాధి కూలీల ఆందోళన



పని ప్రదేశంలో ఆందోళన చేపడుతున్న ఉపాధి కూలీలు

పరవాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ పథకం కూలీలు భరణికం గ్రామంలో గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కూలీల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని, ఏడాదికి రెండు వందల రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని, పే స్లిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే, 40 శాతం సమ్మర్ అలవెన్సులు అధికంగా చెల్లించాలని, పనిముట్లు ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు లక్ష్మి, అప్పలనర్సమ్మ, పార్వతి, సన్యాసమ్మ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల పని తీరుపై విద్యార్థులకు అవగాహన



పోలీసు శాఖ పనితీరును విద్యార్థులకు వివరిస్తున్న సీఐ పిన్నింటి రమణ,

సబ్బవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు ఎక్స్‌పోజర్ విజిట్స్ (అధ్యయన యాత్రలు) దోహదపడతాయని ఎంఈవో-2 రవీంద్రబాబు అన్నారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన పది మంది విద్యార్థులు గురువారం పోలీసు, అగ్నిమాపక, వైద్య, విద్య, గ్రంథాలయ శాఖలకు చెందిన కార్యాలయాలను సందర్శించారు. సీఐ పిన్నింటి రమణ, లైబ్రేరియన్ శిరీష, దంత వైద్యులు డాక్టర్ ఎం.సత్యదీపిక, అగ్నిమాపక శాఖ అధికారి జీవీ సత్యరాజ్ తదితరులు ఆయా శాఖల పనితీరు, బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజారుద్దీన్, పావని, నాగేశ్వరరావు, వెంకట్రావు, సీఆర్‌టీ కేవీ రమణ, కళాభారతి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రాముకు సత్కారం



రామును సత్కరిస్తున్న మాజీ మంత్రి వీరభద్రరావు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పచ్చికూర రాము గురువారం స్థానిక సంతబయలులో గల మాజీ మంత్రి దాడి వీరభద్రరావును గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామును వీరభద్రరావు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తాళ్లపాలెంలో వాహన తనిఖీలు



వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ స్వామినాయుడు

కశింకోట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మేజర్ పంచాయతీ తాళ్లపాలెం, అచ్చెర్ల గ్రామాల వద్ద గురువారం రాత్రి సీఐ అల్లు స్వామినాయుడు వాహన తనిఖీలు చేపట్టారు. అక్రమ రవాణాలను అరికట్టే చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు సంబంధిత రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ తనిఖీల్లో కశింకోట పోలీసులు పాల్గొన్నారు.

నేడు గొర్లివానిపాలెంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

పరవాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొర్లివానిపాలెంలో శుక్రవారం ఉదయం పది గంటలకు టీడీపీ కార్యాలయం ప్రారంభం కానుందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వియ్యపు చిన్న తెలిపారు. పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో జరగనున్న ఈకార్యక్రమానికి విశాఖ పార్లమెంటు సభ్యుడు ఎం.భరత్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా శాఖ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

అక్రమ తవ్వకాల్లో జేసీబీ సీజ్

కొత్తూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కుంచంగి గ్రామ రెవెన్యూ సర్వే నంబరు 281లో అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న జేసీబీని సీజ్ చేసినట్టు విజిలెన్స్ అండ్ మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.అశోక్‌కుమార్ గురువారం రాత్రి తెలిపారు. అన్ని క్వారీల్లో తనిఖీలు నిర్వహిస్తామని, ఎటువంటి లోపాలు ఉన్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

డాక్టర్ సర్వేపల్లికి నివాళులు



సర్వేపల్లి విగ్రహం వద్ద సంస్థ ప్రతినిధుల నివాళి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఆళ్ల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి ప్రవీణ్‌కుమార్‌తో పాటు ముగడ అప్పారావు, శ్రీకాంత్, నరేశ్, సురేశ్ తదితరులతో పాటు డీవీఎన్ కళాశాల విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు.

'విద్యా హక్కు చట్టం పక్కగా చేపట్టండి'

కొత్తూరు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి ఇన్‌చార్జి నూదికొండ మాణిక్యాలరావు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక విద్యాశాఖ జిల్లా కార్యాలయ అధికారి రాజును కలిసి వినతి పత్రం అందజేశారు.

టీడబ్ల్యూ డైరెక్టర్ దృష్టికి గిరిజన టీచర్ల సమస్యలు

పాడేరు, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ విద్యాశాఖలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.భార్గవి దృష్టికి బుధవారం సాయంత్రం తీసుకువెళ్లినట్టు గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగం సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక విలేరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవుల్లోనే టీచర్ల బదిలీలను నిర్వహించాలని చట్టం చేసిందని, దీనిని పక్కాగా అమలు చేయాలన్నారు. భాషా పండితులు, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించాలని, అర్హులైన కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లను రెగ్యులర్ చేయాలని, టీచర్స్ అటెండెన్స్ యాప్‌లో సమస్యలను పరిష్కరించాలని, ఎంపిక చేసిన 68 ఆశ్రమోన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని డైరెక్టర్‌ను కోరామన్నారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూ టీచర్ల సంఘం నేతలు కె.నీలకంఠం, బావరాజు అప్పారావు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.శేషాద్రి, తదితరులు పాల్గొన్నారని టీడబ్ల్యూ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగం సూర్యనారాయణ తెలిపారు.

1/70పై కలెక్టర్ సర్క్యులర్ అమలు చేయాలని వినతి



డీటీకి వినతి పత్రం అందిస్తున్న గిరిజన సంఘం నేత కృష్ణారావు

హుకుంపేట ఏప్రిల్ 17 ఆంధ్రజ్యోతి ; గిరిజన ప్రాంతంలోని 1/70 చట్టంపై కలెక్టర్ రెవెన్యూ శాఖకు జారీ చేసి సర్క్యులర్ తక్షణమే అమలు చేయాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు డిమాండ్ చేశారు. గురువారం ఈ సంఘ నేతలు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్. క్రిష్ణారావుకు సంబంధిత సర్క్యులర్‌ను అందజేశారు. అనంతరం సంఘ నేతలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1/70 భూ బదలయింపు నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు భూ మార్పిడికి పూనుకుంటున్నారన్నారు. బినామీల పేరిట అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి ఈ నెల 8న మండలాల్లోని తహశీల్దార్‌లకు సర్క్యులర్లు జారీ చేశారన్నారు. వాటిని తక్షణమే అమలు చేసి 1/70 ఎల్‌టీఆర్ కేసులపై మొత్తం ఎనిమిది అంశాలపై స్పష్టంగా పంచాయతీల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజనేతరులు భూములు కొనుగోలు చేసిన బినామీలపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు ఇస్తే ఎందుకు పట్టించుకోటం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండలరావు, నాయకులు లక్ష్మణరావు, లింగమూర్తి, అప్పలకొండ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు హేమంత్ కుమార్

చింతపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ దేవత ముత్యాలమ్మ జాతరలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు అన్నారు. గురువారం ఉత్సవ కమిటీ వివిధ సంఘాలు, గ్రామపెద్దలతో సమావేశమయ్యారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 27 వరకు నిర్వహించే అమ్మవారి జాతరను అత్యంత వైభంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ జాతరకు సుమారు 2 లక్షలకుపైగా భక్తులు హాజరుకానున్నట్టు అంచనా వేసినట్టు చెప్పారు. అమ్మవారి ఆల యంలో భక్తుల కోసం మండపం, క్యూలైన్ బారికెడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, రక్షిత నీటి పథకాలు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరినట్టు చెప్పారు. పారిశుధ్య పనులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, కమిటీ సభ్యులు నూరు, బేతా రమణ పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడా



సీమంతాల్లో పాల్గొన్న వైద్యాధికారి

అనంతగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంగుపర్తి పంచాయతీలో వాలసీ, లంగుపర్తి సెక్టార్ల పరిధిలోని పో షణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మంజుభార్గవి, సీడీపీవో సంతోషికుమారి మాట్లాడుతూ.. తల్లులు పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. శిశువుల 1000 రోజులపై ఆరోగ్యంపై అ ప్రమత్తంగా ఉండాలన్నారు. బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఏసీడీపీవో అచ్యుతాంబ, కళాశాతి, తదితరులు పాల్గొన్నారు.

దొన్నుదొర సారథ్యంలో టీడీపీ బలోపేతం

అనంతగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): సీవేరి దొన్నుదొర సారథ్యంలోని టీడీపీ పార్టీ మరింత బలోపేతమవుతుందని టీడీపీ నాయకులు గురువులు, శంకరరావు, సుబ్బారావు, బాబీ, చిట్టిబాబు అన్నారు. మండల కేంద్రంలోని గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీకోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తోందని, అరకు ఇన్‌చార్జి దొన్నుదొర సారథ్యంలోని బలోపేతం అవుతుందన్నారు. పార్టీ కోసం శ్రమిస్తున్న ఆయనపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు.

టీటీడీపై వైసీపీ దుష్ప్రచారం తగదు: జీసీసీ చైర్మన్

పాడేరు: గత వైసీపీ ప్రభుత్వం తిరుమ ల తిరుపతి దేవస్థానాన్ని తమ పార్టీ కార్యాలయంలా వాడుకుని హిందువుల మనోభావాలను దెబ్బ తీసిందని టీడీపీ అరకులోయ పార్లమెంటరీ అధ్యక్షుడు, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ధ్వజమెత్తారు. టీటీడీపై వైసీపీ తప్పుడు ప్రచారాల నేపథ్యంలో గురువారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీని వైసీపీ ఒక వ్యాపార సంస్థగా మార్చేసి హిందువుల విశ్వాసాలతో ఆడుకున్నారన్నారు. అప్పట్లో అనారోగ్యంతో గోవులు మృతి చెందితే డస్ట్‌బిన్‌లో వేసి అవమానకరంగా వ్యవహరించారన్నారు. అవన్నీ మర్చిపోయి నేడు టీటీడీలో ఏదో జరిగిపోతున్నదన్నట్టుగా గోవుల మృతి, తదితర అంశాలపై అసత్య ప్రచారం చేయడం ఘోరమన్నారు. వైసీపీ పాలనలో టీటీడీ, ఒంటిమిట్ట తదితర దేవస్థానాలను పూర్తి నిర్లక్ష్యం చేసిన ఘనతను ప్రజలు మర్చిపోలేదన్నారు. . ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు బాకూరు వెంకటరమణరాజు, పాండురంగస్వామి, సూర్యకాంతం, అమ్మన్న, కొమ్మా రమా, మహేశ్వరి, కళ, ద్రౌపతి, త్రినాథ్, మురళీ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

కిడారి దృష్టికి పెదబయలు సమస్యలు

పెదబయలు: మండలంలో నెల కొన్న సమస్యలను పరిష్కారించాలని పలువురు ప్రజా ప్రతినిధులు గురువారం జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వినతి పత్రాలు అందించారు. కుం తుర్ల పంచాయతీలోని మారుమూల కె.బొడ్డపుట్టు, కిండలం, కందులగుంట, జాలరిగుమ్మ గ్రామాల్లో రేషన్ డిపోలులేక రేషన్ బియ్యం కోసం కిలోమీటర్లు మేర కాలి నడకన వెళ్లాల్సిన పరిస్థితి నెలన్నట్టు తెలిపారు. ఈస్థితిలో కె. బొడ్డపుట్టులో డిపో ఏర్పాటు చేయాలని వివరించారు. పం చాయితీ పరిధిలో గ్రామాలకు రోడ్లు, తాగు నీటి సదుపాయం, అంగన్‌వాడీ, పాఠశాలలకు భవనాలు నిర్మించాలని కోరారు. పెదబయలు మండలంలోని సీతగుంట, సీకరి, అడుగులపుట్టు, కిముడుపల్లి తదితర డిపోలు శిథిలావస్థకు చేరుకున్నాయని, తక్షణమే వాటికి మరమతు చేపట్టాలని టీడీపీ మండల నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, త్రినాథ్, భూషణం, జీఎస్‌యూ నాయకులు బాబూజీ, మాధవరావు, సంజీవరావు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమ్మెకు పిలుపు



వినతి పత్రం అందిస్తున్న ఫీల్డు అసిస్టెంట్లు

పెదబయలు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం మండల పరిషత్ కార్యలయంలో పంచాయతీ విస్తరణ అధికారి నరసింగరావుకు వినతి పత్రాన్ని అందించారు. గ్రామాల్లో పథకం అమలుకు శ్రమిస్తున్న తమను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 19 ఏళ్ల సర్వీసు ఆధారంగా పంచాయితీ ఉద్యోగిగా గుర్తించి క్రమబద్ధీకరించాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీలతో హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. ఈ పథకంలో పని చేస్తున్న అన్ని కేటగిరిలకు పెంచిన విధంగా ఎఫ్‌ఏ లకు వేతనాలు అందించాలన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 21న ఒక్క రోజు పెన్ డౌన్, ఈ నెల 28 నుంచి పూర్తిగా విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడతామని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఎఫ్‌ఏలు రాజారావు, ప్రసాద్, కొండలరావు, రాజు, బాలన్న, రాజరావు, పార్వతి పాల్గొన్నారు.

నేటి నుంచి షటిల్ టోర్నమెంట్

చింతపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ముత్యాలమ్మ ఆలయం మైదానంలో శుక్రవారం నుంచి షటిల్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్టు నిర్వాహకులు తారక్, రాము తెలిపారు. అమ్మవారి జాతర పురస్కరించుకుని ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం ఐదు గంటలకు క్రీడాపోటీలు ప్రారంభంకానున్నాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 9491258204, 8500567056 నంబర్లకు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకొని క్రీడలు ప్రారంభసమయానికి గంట ముందు హాజరుకావాలన్నారు. ఈక్రీడల్లో ప్రథమ స్థానం సొంతం చేసుకున్న క్రీడాకారులకు రూ.25వేలు, ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులకు రూ.15వేలు నగదు బహుమతులు, జ్ఞాపిక అందజేస్తామన్నారు.

దాడులు నిరోధించాలని వెలుగు వీవోఏల ఆందోళన



కలెక్టరేట్ ముందు ఆందోళన చేపడుతున్న వెలుగు వీఓఏలు

పాడేరురూరల్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): తమకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌పై వెలుగు వీఓఏలు గురువారం కలెక్టర్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. వీఓఏలపై ఇటీవల కాలంలో దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు, వెలుగు ద్వారా అందిస్తున్న రుణాల రికవరీ, ఇతర పనుల్లో భాగంగా గ్రామాల్లో తిరుగుతున్న క్రమంలో దాడులు జరుగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పాడేరు, అరకులోయ, డుంబ్రిగుడలో గతంలో దాడు జరిగాయన్నారు. ఇటీవల అరకులోయ మండలం దప్పుగుడలో భీమన్నను హత్య చేశారన్నారు. ఈసమస్యలపై పోలీసులు, వెలుగు అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనికలెక్టర్, ఎస్పీ స్పందించాలన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ దినేశ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో వెలుగు వీఓఏల సంఘం నేతలు పోతురాజు, రాజ్‌కుమార్, భాను, దాడులకు గురైన బాధిత కుటుంబీకులు, అధిక సంఖ్యలో వీఏవోలు పాల్గొన్నారు.

నేడు సీలేరులో ఉచిత కంటి వైద్య శిబిరం

సీలేరు, ఏప్రిల్ 17 , (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మం డలం సీలేరులో శుక్రవారం ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో స్థానిక కల్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య శిరం ను నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. విశాఖపట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ కు చెందిన వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సీలేరు, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యారంగ పరిరక్షణ అందరి బాధ్యత: యూటీఎఫ్

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సమరెడ్డి రాజు అన్నారు. ఆ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ బడులు విలీనానికి వ్యతిరేకంగా సర్పంచులను కలసి వినతి, కరపత్రాలను అందించారు. ప్రభుత్వ బడులు సంరక్షణకు తమవంతు కృషి చేయాలని సర్పంచులను వారు కోరారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జీవో నెంబర్లు 117, 128లతో పాటు 3,4,5 తరగతులు హైస్కూల్స్‌లో విలీనం వంటి సంస్కరణలు వలన ప్రభుత్వ విద్యారంగంకు పెద్ద ఎత్తున నష్టం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు, నాయకులు కూడా శ్రీనివాస మూర్తి, ఎస్.గోపి, ఎం.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణకు ఆమోదంతో సమ న్యాయం



సీలేరులో హర్షం వ్యక్తంచేస్తున్న ఎస్సీ సంఘం సభ్యులు

సీలేరు, ఏప్రిల్ 17 , (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు రా ష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడంపై టీడీపీ పాడేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిటికెల రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ముఖ్యమం త్రి చంద్రబాబు రుజువు చేశారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదంతో త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌తోనే విద్య, ఉద్యోగాల రిజర్వేషన్లు సమానంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందన్నారు. ఎంతో నమ్మకంలో ఓటు వేసి గెలిపించినందుకు కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కు ఆమోదం తెలపడంపె ఎస్సీ కులాల సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి. నాగేంద్రబాబు, అడపా రాము, పిలోన్, యాదాల సాంబ, యాదాల ఎల్లాజీ, అచ్చియమ్మ, పార్వతి, గౌరీ, యాదాల రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మత్స్యలింగం

హుకుంపేట ఏప్రిల్ 17 ఆంధ్రజ్యోతి; ప్రజలు సమస్యలు పరిష్కారానికి సచివాయం సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని అరకు ఎమ్మెల్యే మత్య లింగం తెలిపారు. గురువారం స్థానిక సచివాలయాన్ని ఆయన సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు అప్రమతంగా ఉండాలన్నారు. పంచాయతీల్లో పరిశుధ్య, తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు,

30లోగా ఏకలవ్య పాఠశాలల్లో హాజరుకావాలి

చింతపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఏకలవ్య ఆదర్శ నివాసానుబంధ పాఠశాల (ఈఎంఆర్ఎస్) ఆరో తరగతి ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 30లోగా పాఠశాలకు హాజరుకావాలని స్థానిక ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు. ఈఎంఆర్ పాఠశాలలో ప్రవేశానికి మార్చి 2న ప్రవేశ పరీక్ష జరిగిందన్నారు. ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 21తేదీ నుంచి 30తేదీ వరకు కేటాయించిన పాఠశాలల్లో హాజరుకావాలన్నారు. విద్యార్థులు అడ్మిట్ కార్డు, హాల్‌టిక్కెట్, పాఠశాల కేటాయింపు పత్రం, ఆధార్‌కార్డు, ఆదాయం, కులం ధ్రువీరణ పత్రాలు, రేషన్‌కార్డు, టీసీ, స్టడీ, జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో రావాలన్నారు. హాజరుకాకుంటే సీటు రద్దవుతుందన్నారు.

కాంగ్రెస్ పెదబయలు మండల అధ్యక్షుడిగా తమన్న

పెదబయలు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పెదబయలు మండల అధ్యక్షుడిగా కిముడుపల్లి పంచాయతీ గడుగుపల్లికి చెందిన కొర్ర తమన్నను అ ధిష్టానం నియమించింది. ఈ మేరకు గురువారం పాడేరులో డీసీసీ అధ్యక్షుడు సతక బుల్లిబాబు నివాసంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఆదిమ గిరిజన తెగకు చెందిన తనకు పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సూక్ష్మ నీటిపారుదల వనరుల గణన:డిప్యూటీ ఎస్‌వో రాజేశ్వరి

చింతపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో సూక్ష్మ నీటిపారుదల వనరుల గణన నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉప గణంకాల అధికారి (డీఎస్‌వో) రాజేశ్వరి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వో, వీఆర్‌ఏలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల వ్యవసాయానికి అందుబాటులోనున్న సూక్ష్మ నీటిపారుదల వనరులను గుర్తించాలన్నారు. ప్రధానంగా చెరువులు, చెక్ డ్యామ్ లు, జలాశయాలు, వ్యవసాయ బావులు, బోర్లు, ఇతర సూక్ష్మ నీటిపారుదల వనరులను గుర్తించి వాటి తాజా పరిస్థితిపై నివేదిక రూపొందించాలన్నారు. ఈనివేదికను వీఆర్వో, వీఆర్‌ఏలు సకాలంలో అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఏఎస్‌వో జి.రాంబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉప గణంకాల అధికారి రాజేశ్వరి

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి: ఎంపీపీ

గూడెంకొత్తవీధి: గిరిజన గ్రామాల్లో నీటి ఎద్దడిలేకుండగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వై. ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, క్షేత్ర స్థాయి ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతుండడంతో గ్రామాల్లో నీటి సమస్యలు పెరుగుతాయన్నారు. గ్రామాల్లో రక్షిత మంచి నీటి పథకాలు, బావులు, చేతిపంపులు పూర్తి స్థాయిలో వినియోగంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ హౌసింగ్ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా ఇంకుడు గుంతలు, నీటి కందకాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్‌డీ పాపారావు, ఏవో ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

గ్రామ కమిటీలే పార్టీకి వెన్నెముక

» టీడీపీ అరకు ఇన్‌చార్జి, విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర



నూతన గ్రామకమిటీల ప్రతినిధులకు ధ్రువ ప్రతాలనందిస్తున్న దొన్నుదొర

అరకులోయ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థాయి సంస్థాగత కమిటీలే పార్టీ విజయానికి కీలకమని టీడీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారిదొన్నుదొర అన్నారు. గురువారం పెదలబుడులో సర్పంచ్ పెట్టెలా దాసుబాబు ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ కమిటీల ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ కమిటీలు పటిష్ఠంగా ఉన్నచోట్ల ఎన్నికల్లోపార్టీ విజయకేతనం ఎగురువేస్తుందన్నారు. కుటుంబ సాధికారసమితి (కేఎస్ఎస్) బూత్ లెవెల్ కమిటీలుపార్టీ నిర్మాణంలో క్రీయాశీలక పాత్రపోషించాలన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేశ్ గ్రామకమిటీలకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. పార్టీ లో కష్టపడి పనిచేసే వారికే భవిష్యత్తులో గుర్తింపునిస్తామన్నారు. కమిటీలో ఉన్న వారు పార్టీకి, ప్రజలకు జవాబుదారితనంగా ఉంటు బాధ్యతో మెలగాలన్నారు. క్రమశిక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ చందూవిజయనిర్మల,నూతనంగా ఎంపికైన గ్రామకమిటీ అధ్యక్షుడు బోయి దామోదర్, ఉపాధ్యక్షుడు పూజారి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దొర విజయ్, దళపతి, గణపతి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం



రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

అరకులోయ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతిగా, విద్యావేత్తగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి సేవలు వెలకట్టలేనివని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్వాసి చలపతిరావు అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని చరి త్ర అధ్యాపకురాలు ఎస్.లాలికుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాచారు. అనంతరం సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రెండవ రాష్ట్రపతికి సేవలందించారన్నారు. సోవియట్ యూనియన్ లో రాయబారిగా పనిచేశారన్నారు. బనారస్, ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌గా పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.ధర్మారావు, డాక్టర్ బలరామ్, డాక్టర్ సీహెచ్ మురళీ, డాస్వర్ణలత, డా.కె.లక్ష్మి, దివ్య మౌసిన, ప్రణీత, అన్నపూర్ణ, రోజారాణి సరస్వతి, అఖిల్‌తేజ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు



వ్యవసాయంలో మహిళల పాత్రపై వివరిస్తున్న డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధులు

చింతపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గిరిజన మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు అవసరమని స్థానిక ఉద్యానశాఖ అధికారి కంటా బాలకర్ణ అన్నారు. గురువారం స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మహిళా రైతుల సాధికారతపై ఉద్యాన శాఖ, ఐఐఎంఆర్, డిజిటల్ గ్రీన్, విజయవాహిని సంస్థలు ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంత వ్యవసాయంలో మహిళల పాత్ర కీలకమన్నారు. వ్యవసాయంలో రాణిస్తున్న మహిళలను ప్రభుత్వం గుర్తించడంతోపాటూ అవసరమైన ప్రోత్సాహకాలు అందించాలన్నారు. డిజిటల్ గ్రీన్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వ్యసాయంలో గిరిజన రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను పాటించాలన్నారు. అంతరం మహిళలు వ్యవసాయంలో ఆర్థిక పురోగతి కి పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ఈకార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ ప్రతినిధి రేఖ, ఐఐఎంఆర్ ప్రతినిధి అప్పలరాజు పాల్గొన్నారు.

'గోమంగి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు చేపట్టాలి'

పాడేరురూరల్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): పెదబయలు మండలం గోమంగి పంచాయతీ కార్యదర్శిపై అధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టాలని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత మూడు నెలలు పంచాయతీ కార్యదర్శి విధులకు డుమ్మా కొడుతుండడంతో పంచాయతీలోని ప్రజలకు అవసరమైన సేవలు అందడం లేదన్నారు. ఈసమస్యపై ఇటీవల గోమంగి పంచాయతీ కార్యాలయం ముందు ప్రజలు ఆందోళన చేపట్టారని రాధాకృష్ణ గుర్తు చేశారు. విధులకు గైర్హాజరవుతున్న పంచాయతీ కార్యదర్శిపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

'టీడీపీ బలోపేతానికి కృషి'

జి.మాడుగుల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండలరావు, కల్యాణం సూచించారు. గురువారం టీడీపీ సభ్యత్వ కార్డులను వారు అందజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరంజీవినాయుడు, భాస్కర్‌రావు, కొండలరావు, బాబురావు, నితిన్‌కుమార్, ఆర్.కొండబాబు, క్రిష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

చింతపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని స్థానిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పశువులబంద గ్రామంలో వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరించి, రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. రైతులతు పట్టిరొట్ట ఎరువులు నాటు కోవాలన్నారు.

జాతీయ స్థాయిలో అనంతగిరి పీహెచ్‌సీకి గుర్తింపు

అనంతగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక పీహెచ్‌సీకి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది.. గతనెల 24 తేదీన ఏన్‌డీఏఎస్, ఢిల్లీ నుంచి కేంద్ర వైద్య బృందంలో ఇద్దరు వైద్యాధికారులు షణ్ముఖవేల్, మనీష ఆధ్వర్యంలోని పీహెచ్‌సీని తనిఖీలు చేశారు.. రోగులకు అందుతున్న వైద్యసేవలపై వచ్చిపోయే రోగులను అడిగితెలుసుకున్నారు.. అందిస్తున్న సేవలను పరిశీలించారు.. పీహెచ్‌సీ లోపల బాలింతలు పాలు ఇచ్చే గది, ప్రసవ గది, ఇంజెక్షన్ గది, మందులు నిల్వలు, రికార్డులు నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరిసరాలను పరిశుభ్రత, తదితర వాటిని క్షుణంగా పరిశీలించారు.ఈ వైద్య బృందం అనంతగిరి పీహెచ్‌సీకి 91.64శాతం గుర్తింపు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వైద్యాధికారిణులు, సిబ్బంది ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీహెచ్‌వోలు నిరసన

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని, పనికి తగిన వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ సీహెచ్‌వోలు గురువారం కిలగాడ పీహెచ్‌సీ తొరణలో ఫ్లకార్డులు చేతపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వైద్యాధికారి రమేశ్‌కు అందించారు. ఈ సదర్భంగా సీహెచ్‌వోలు తులసీరత్నం, లలిత, రోషిని, దీప్తి, రాణిలు మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పీల నుంచి సీహెచ్‌వోలుగా ప్రమోట్ చేసి, పని భారం అధికం చేశారన్నారు.

'రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలి'



రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందనలో ప్రిన్సిపాల్

నర్సీపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభుత్వం నుంచి అవార్డులు పొందిన వారిని తోటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ పద్మావతి పిలుపునిచ్చారు. ఇంటర్ ఒకేషనల్ ఎంఎల్‌టీ విభాగంలో ఎస్.హరిత 989 మార్కులు, బ్యాంకింగ్ అండ్ రిటైల్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఆర్‌జే మౌళీ కిరణ్ 978 మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించిన వీరిద్దరికీ గురువారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల చరిత్రలో విద్యార్థులకు రెండు రాష్ట్రస్థాయి ర్యాంకులు రావడం ఆనందంగా ఉందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు. మిగిలిన విద్యార్థులు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకొని మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఒకేషనల్ కోర్సు ఎంఎల్‌టీ, బీఆర్ఎం విభాగాల బోధనా సిబ్బందిని కూడా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.చిన్నారావు, బీఎస్ఆర్ శర్మ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

'బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి'



కొంగసింగిలో నిర్వహిస్తున్న ర్యాలీలో ఎంఈవోలు

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 17 : బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గొలుగొండ ఎంఈవోలు ఒ.సత్యనారాయణ, మూర్తి కోరారు. కొంగశింగి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, దుస్తులు, పుస్తకాలు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వీటిని తమ పిల్లలు సద్వినియోగం చేసుకునే తల్లిదండ్రులు సహకరించాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలమంచిలి నూకరత్నం, టీడీపీ నాయకులు వరహాలబాబు, హెచ్ఎం గోపరాజు సాంబరాజు, ఉపాధ్యాయులు జి.గోపరాజు, వెంకటేశ్, సుబ్రహ్మణ్యం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఏఎల్‌పురంలో చురుగ్గా అభివృద్ధి పనులు

కృష్ణాదేవిపేట,ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మేజర్ పంచాయతీ ఏఎల్‌పురం బీసీ కాలనీలో డ్రైనేజీ, కల్వర్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి. పంచాయతీ నిధులు సుమారు రూ.మూడు లక్షలు వెచ్చించి చేపడుతున్న ఈ పనులను గొలుగొండ మండల ఈవోపీఆర్డీ కె.శ్రీనివాసరావు, సర్పంచ్ లోచల సుజాత గురువారం పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల బుల్లిప్రసాద్, వార్డు సభ్యులు సుర్ల అన్వేష్ నాయుడు, శెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్న దన్ను ఇస్తే.. చల్లటి నీడనిస్తాం

- కొత్తవీధి శ్మశాన వాటిక నుంచి పెదబొడ్డేపల్లి సబ్ స్టేషన్ వరకు మొక్కలు నాటిన అటవీ శాఖ
- నిర్వహణను గాలికి వదిలేయడంతో చాలా వరకు ఏపుగా పెరిగి వాలిపోతుండడంపై పర్యావరణ ప్రేమికులు ఆవేదన





కొత్తరోడ్డులో నేలకు ఒరిగిపోతున్న మొక్కలు

నర్సీపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : 'మాకు చి....న్నపాటి దన్ను ఇవ్వండి చాలు. మండు టెండలో నడిచే బాటసారులకు చల్లటి నీడనిస్తాం... మానవాళికి అవసరమైన ఆక్సిజన్‌ను అందిస్తాం...' అన్నట్టు ప్రాధేయపడేలా ఉన్నాయి ఆ మొక్కలు. మునిసిపాలిటీ పరిధిలోని కొత్తవీధి శ్మశాన వాటిక దగ్గర నుంచి పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు గత ప్రభుత్వంలో బీటీ రోడ్డును అభివృద్ధి చేశారు. ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ నిధులతో అటవీశాఖ సామాజిక వన విభాగం ఆధ్వర్యంలో రోడ్డుకిరువైపులా వివిధ జాతులకు సంబంధించిన 800 మొక్కలు నాటారు. వీటికి చిన్న కర్రలు దన్నుగా కట్టి గ్రీన్ క్లాత్ చుట్టారు. ఈ సంవత్సర కాలంలో మొక్కలు పది అడుగులకు పైగా ఎదిగాయి. ఏపుగా పెరగడం వలన మొక్కకు ఏర్పాటు చేసిన దన్ను సరిపోక కొన్ని నేలకు ఒరిగిపోయాయి. ఇటీవల వీచిన ఈదురు గాలులకు చాలా వరకు మొక్కలు ఇదే దుస్థితికి చేరాయి. ఇందులో కొన్నింటిని పశువులు తినేస్తున్నాయి. సామాజిక వన విభాగం అధికారులు మొక్కలు నాటి నిర్వహణ విషయాన్ని గాలికి వదిలేయడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా తక్షణమే మొక్కలన్నింటికీ పెద్ద కర్రలు దన్నుగా కట్టి, రక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

వెంకటాపురంలో పైప్‌లైన్ లీకేజీ



గొలుగొండ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : పాకలపాడు పంచాయతీ శివారు వెంకటాపురంలో ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయి పైపులైన్ లీకేజీ కారణంగా గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో సుమారు రెండు వందల మంది జనాభా నివాసం ఉంటున్నారు. ఇక్కడ ఇంటింటికీ తాగు నీటిని అందించేందుకు గత ఏడాది కుళాయిలను ఏర్పాటు చేవారు. వీటికి సంబంధించిర పైపులైన్ ఐదు నెలలుగా పాడైంది. దీంతో నీరు వృథాగా పోతున్న కారణంగా తమ అవసరాలకు నీరు చాలక తీవ్ర అవస్థలు పడుతున్నామని అక్కడివారంతా వాపోతున్నారు. అసలే ఎండలు ముదురుతున్నాయని, ఈ పరిస్థితుల్లో చాలీచాలని నీటితో ఎలా నెట్టుకు రావాలని మహిళలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతుల చేపట్టి, తాగునీటి కష్టాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

నర్సరీని సందర్శించిన అటవీ శాఖ అధికారి



మొక్కలను పరిశీలిస్తున్న విజిలెన్స్ పీసీసీఎఫ్ శ్రీధర్

నర్సీపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : అటవీ శాఖ సామాజిక వన విభాగానికి సంబంధించిన నర్సరీని విజిలెన్స్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) శ్రీధర్ గురువారం సందర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనకు వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో నర్సీపట్నం కలప డిపో ఆవరణలో ఉన్న నర్సరీకి విచ్చేశారు. అందులో ఏఏ రకాల మొక్కలు ఉన్నాయి, ఎంత విక్రయాలు జరుగుతున్నాయి తదితర వివరాలను డీఎఫ్‌వో లక్ష్మణ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో సోషల్ ఫారెస్టు ఆధ్వర్యంలో నాటిన బాదం మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కన్జర్వేటర్ దివాన్ మొదిన్, జిల్లా అటవీ అధికారి శ్యామ్యూల్, చింతపల్లి డీఎఫ్‌వో నర్సింహరావు, స్క్వాడ్ డీఎఫ్‌వో సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన యాత్రలతో జ్ఞాన సముపార్జన

మాకవరపాలెం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు ఎక్స్‌పోజర్ విజిట్స్ (అధ్యయన యాత్రలు) దోహదపడతాయని ఎంఈవో మూర్తి అన్నారు. మాకవరపాలెం మండల పరిషత్, కొత్తపాలెం, తామరం పాఠశాలలకు చెందిన విద్యార్థులను గురువారం ఇక్కడి పోలీస్ స్టేషన్, విద్యుత్ శాఖ కార్యాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్‌కు అధ్యయన యాత్రకు తీసుకు వెళ్లే ముందు ఆయన మాట్లాడారు. ప్రతి అంశంపై విద్యార్థులకు సూక్ష్మ పరిశీలన అవసరమన్నారు. అనంతరం అన్యాయాలు, అక్రమాలు, నేరాలను అరికట్టడంతో పోలీసులు పాత్రపై పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుదుత్పత్తి, సరఫరా తదితరాలపై ఏఈ బాలకృష్ణ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యాబోధన, భవిష్యత్తు ప్రణాళికలు తదితరాల గురించి ఉపాధ్యాయులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యుత్ కార్యాలయానికి యాత్రకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా మరిడిమాంబ పండుగ



అమ్మవారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

మాకవరపాలెం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భీమబోయినపాలెంలో మరిడిమాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి ఆలయంలో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం మేళతాళాలు, బాజాభజంత్రీలు, కోలాటాలు, బాణసంచా కాల్పుల నడుమ అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. రాత్రికి ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సర్పంచ్ రుత్తల నంద కిశోర్, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

5న జాతీయ లోక్ అదాలత్

నర్సీపట్నం, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల ఐదో తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి.షియాజ్‌ఖాన్ కోరారు. గురువారం కోర్టు సముదాయంలో న్యాయవాదులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాజీ పడదగిన కేసులు ఉంటే లోక్ అదాలత్‌లో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మధుసూదనరావు పాల్గొన్నారు.

ఇద్దరు సర్పంచులపై అక్రమ కేసులు

- మాజీ ఎమ్మెల్యే గణేశ్

నర్సీపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : గురందరపాలెం, చామంతిపురం గ్రామ సర్పంచులపై నర్సీపట్నం రూరల్, మాకవరపాలెం పోలీసులు అక్ర మంగా కేసులు నమోదు చేశారని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి గురువారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. నర్సీపట్నం మండలం గురందరపాలెం సర్పంచ్ సేనాపతి వెంకటరత్నం నాయుడు గ్రామంలో నూకాలమ్మ పండుగ సందర్భంగా, మాకవరపాలెం మండలం చామంతిపురం సర్పంచ్ బొడ్డు గోవింద్ పరదేశమ్మ పండుగ సందర్భంగా డ్యాన్స్ బేబీ డ్యాన్స్ స్టేజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించుకునేందుకు నర్సీపట్నం డీఎస్పీ అనుమతులు పొందారన్నారు. అక్కడ ఏ విధమైన అశ్లీల నృత్యాలు, గొడవలు జరక్క పోయినా పోలీసులు ఇద్దరు సర్పంచులపై అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. వెంటనే వీరిపై కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు.

ఉపాధి బిల్లుల కోసం ఆందోళన



నిరసన తెలుపుతున్న కూలీలు

దేవరాపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధి వేతనాలు చెల్లించాలని మండలంలోని వాకపల్లి, దేవరాపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మొక్కుతూ గురువారం నిరసన తెలిపారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 13 వారాలకు చెందిన రూ. 55 కోట్లు బకాయిలున్నట్టు తెలిపారు.

ఎస్సీల వర్గీకరణపై హర్షం

చోడవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): జనాభా ప్రాతిపదికన ఎస్సీల వర్గీకరణకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబునాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలకా మల్లిబాబు, రెల్లి హక్కుల పోరాట సమితి నాయకుడు వరప్రసాద్ తెలిపారు. సీఎం నిర్ణయంతో ఎస్సీ ఉపకులాలు మాదిగ, రెల్లి తదితర కులాలు సమాన అవకాశాలతో పాటు, తాము కూడా అభివృద్ధికి అవకాశం లభించినట్టయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడుడి.వెంకట అప్పారావు పాల్గొన్నారు.

రైతు సంఘ సభ్యులకు రాయితీపై పథకాలు

చీడికాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రై తు సంఘాల్లోని స భ్యులందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రాయితీ సంక్షేమ పథకాలు పొందేందుకు అవకాశం ఉం టుందని పశు సంవర్థకశాఖ సహాయ సంచాలకులు వి.చిట్టినాయుడు అన్నారు. మం డలంలోని ఖండివరంలో సంఘమిత్ర పౌర్టల్ ప్రొడ్యూషర్స్ అండ్ గోవర్స్‌కో కో ఆపరేటివ్ సొసైటీ సభ్యుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు చి ట్టమ్మ, ఆళ్ల అప్పల నాయుడు, పశువైద్యాధికారులు జి.గాయత్రీదేవి, కేవీఎస్ రాఘవమ్మ, ఎ.గణేశ్‌కుమార్, తురువోలు ఎంపీటీసీ సభ్యుడు బీళ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ అప్పలరాజుకు సన్మానం

దేవరాపల్లి: పుప్పాల.అప్పలరాజుకు ఏఎంసీ పదవిని ఇచ్చి ఆయన సేవలను పార్టీ గుర్తించిందని మండల టీడీపీ నాయకులు అన్నారు. గురువారం రైవాడ అతిథిగృహం వద్ద ఆయనను సత్కరించింది. మాజీఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ, రైవాడ జాశయ చైర్మన్ పాత్రునాయుడు, గొర్రుపోటురామ్మూర్తినాయుడు, చెరకాన సూర్యనారాయణ, కడిం నాగేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉప్పాల..

మాడుగుల: ఏఎంసీ చైర్మన్‌గా ఎంపికైన పుప్పాల అప్పలరాజు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిల్లీ నానాజీ, లెక్కల కాశిబాబు, మస్తాన్, గన, జొన్నపల్లి రమేశ్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిచి అవస్థలు

దేవరాపల్లి,ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ బుధవారం కాలిపోవడంతో రెండు రోజుల నుంచి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. ట్రాన్స్‌కో ఏఈఈ కర్రి. శంకరరావు సిబ్బందితో మరమ్మతులు చేపడుతున్నా ప్రయోజనం లేక పోతోంది. పక్కనున్న సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా తీసుకుంటుప్పటికీ మండలంలో చాలా గ్రామాలకు చీకట్లు లోనే గడుపుతున్నారు.

సమస్యలకు పరిష్కారం చూపాలి: ఎమ్మెల్యే బండారు



ప్రజా దర్బార్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

దేవరాపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీ దారుని సమస్య పరిష్కరించాలని, వీలుకాని వాటి వివరాలను తనకు అందించాలని ఎమ్మెల్యే బండారు. సత్యనారాయణమూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజక వర్గ స్థాయి సమసలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. దేవరాపల్లిలో సర్వేనంబరు -1లో 4.67 సెంట్ల భూమి గ్రామ దేవతకు సన్యాసమ్మ దూప దీప నైవేద్యాలు చూసేందుకు(ఎగ్రాల్ గరువు) భూమి మొల్లి కృష్ణమ్మ పేరిట ఉన్నభూమి తప్పుడు రికార్డులు సృష్టించి వేరొకరికి విక్రయించినట్టు దేవరాపల్లి ఎంపీటీసీ సభ్యులు మొల్లి కృష్ణమూర్తి తెలిపారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించు కోలేదని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. కొత్తపెంటకు చెందిన రెడ్డి భవానీరావు, తన సొంత భూమిలోకి వెళ్లనివ్వకుండా గడ్డికుప్పలు అడ్డం గా పెట్టారని వాటిని తొలగించాలని కోరారు. ఎ. కొత్తపల్లి, మారేపల్లి, ములకలాపల్లి, ఎన్.గజపతినగరం, ఎం. అలమండ, తిమిరాం, మామిడిపల్లి పలు గ్రామాల్లో రైతులు తమ భూమి వేరొకరి పేరు మీద ఉందని, వాటిని మార్చలేదని తెలిపారు. దీంతో రెవెన్యూ పరంగా సమస్యలు ఎదుర్కొంటున్నట్టు వివరించారు. గర్శింగిలో జల జీవ్ మిషన్ పథకం నుంచి నీరు రావడంలేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాలపై ఏఈఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ సహకరించలేదని సమాధానమిచ్చారు. ఆ కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎ.కొత్తపల్లిలో భూములు ఆన్‌లైన్‌లో కొంత మంది వ్యక్తులు మార్చేశారని తెలిపారు. దీనిపై సర్వే చేపట్టాలని ఎమ్మెల్యే తహసీల్దార్ పి.లక్ష్మీదేవిని ఆదేశించారు. గెడ్డలు, ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. భూ గర్భ జలాలకు, వంతెనలకు నష్టం వాటిల్లేలా ఇసుక తీసుకు వెళ్తే చర్యలు తప్పవన్నారు. అంతకు ముందు అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రిసత్యం. తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీఓ సువర్ణరాజు, ఎస్.ఐ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు వినతి

పదోన్నతులు లేక ఇబ్బంది పడుతున్నా, సీఎం దృష్టికి తమ సమస్య తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరుతూ సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తికి వినతి పత్రం గురువారం అందించారు. సచివాలయంలో పని చేస్తున్న అన్ని శాఖలకు పదోన్నతులు జరిగినా, తమకు మాత్రం ఆ అవకాశం కల్పించలేదన్నారు.

బీఎన్ రోడ్డు అధ్వాన స్థితిపై నిరసన



నీటిలో వలతో నిరసన తెలుపుతున్న వైసీపీ నేతలు

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): మండలంలో బిఎన్.రోడ్డులో మరమ్మతులు చేపట్టాలని వడ్డాదిలో వైసీపీ నేతలు గురువారం వినూత్న నిరసన తెలిపారు. టౌన్ వైసీపీ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి ఆధ్వర్యంలో రోడ్డుపై నిలిచిన వర్షపునీటిలో వలవేసి చేప లుపడుతూ ఆందోళన చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలవున్నా ప్రధాన రహదారుల దుస్థితి ఏమాత్రం మారలేదని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ మార్గంలో ప్రజల ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీటీసీ కోరుకొండ రమణ, వార్డు సభ్యులు గుమ్మిడి ప్రసాద్, అడపా వరహాలుబాబు, ఎస్ఎంసీ చైర్మన్ తురాయి మనోహర్, సుంకర నాగేష్ పాల్గొన్నారు.

పోషకాహారంతో రుగ్మతలు దూరం: ఎంపీపీ

రేలుగుంట, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): పోషకాహారం తీసుకుంటే అనేక రుగ్మతలనుంచి దూరం కావచ్చునని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తదితర వాటితో పోషణ్ పక్వాడ లోగోను ఏర్పాటు చేశారు. సర్పంచ్ వరలక్ష్మి, సెక్టారు సూపర్‌వైజర్లు జి.రమ్య, ఎన్.హేమావతి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

చోడవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్థానిక అగ్నిమాపక కేంద్రం ఎస్ ఐ రామస్వామి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక బాష్యం స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సకాలంలో టీడీపీ సంస్థాగత ఎన్నికలు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నికల పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు



టీడీపీ శ్రేణులతో ఏసుదాసు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : అధిష్ఠానం ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలను సకాలంలో నిర్వహించాలని పార్టీ ప్రధాన కార్యదర్శి, మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గ సంస్థాగత కమిటీల ఎన్నికల నిర్వహణ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో కలిసి మండల పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ బూత్, గ్రామ, యూనిట్, క్లస్టర్, మండల కమిటీ ఎన్నికలకు సంబంధించి మార్గదర్శకాలను శ్రేణులకు వివరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి కన్నూరు సూర్యనారాయణ, నాయకులు పూడి నారాయణమూర్తి, చీపురుపల్లి రామారావు, సింగంపల్లి నారాయణమూర్తి, కొట్లాడ నారాయణరావు, దొగ్గ ఉమాశంకర్, వాకాడ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను విద్యార్థులకు అవగాహన ఉండాలి

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీసులు ప్రత్యేక వాహనంలో మహిళలపై జరిగే అ ఘాయిత్యాలు, పోక్సో చట్టం, సైబర్‌క్రైమ్ తదితర అంశాలపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుచ్చెయ్యపేట, వడ్డాది, దిబ్బిడి, తురకలపూడి, సీతయ్యపేట హైస్కూల్‌లో విద్యార్థినులతో మాట్లాడారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందాలన్నారు. శక్తిటీమ్ సభ్యులు బంగారుమెట్ట, ఎల్‌బి.పురం గ్రామాలలో ఈ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తమరాన దాసు, సాయం శేషు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా గొడౌన్ల పరిశీలన



బైలపూడిలో మందుగుండు నిల్వ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చీడికాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బైలపూడి సమీపంలో ఉన్న అ య్యన్స్ మందుగుండు నిల్వ గోదాములను తహసీల్దార్ కిశోర్‌లింకన్, ఎస్ఐ బి.సతీశ్, డిప్యూటీ తహసీల్దార్ ఎం. రాధ, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ పట్నాల గోపితో పాటు వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. అన్ని గదుల్లోకి వెళ్లి నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ నలుగురు సిబ్బంది ఉండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఒక్క డోరే ఉన్నట్లు గుర్తించారు. గోదాము పరిసరాల్లో ఇసుక కానరాలేదు. ఆగస్టు నుంచి దీపావళి రోజున సామగ్రి అ మ్మేవరకూ నాలుగు నెలలు ఇక్కడ 30 మంది కార్మికులు ఇక్కడ పనిచేస్తారని సంబంధిత సూపర్‌వైజర్ ద్వారా తె లుసుకున్నామన్నారు. ఇక్కడి పరిస్థితిపై ఈ నివే దికను కలెక్టర్‌కి అందజేస్తామని వారు తెలిపారు.

నర్సీపట్నం-జె.నాయుడుపాలెం ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

రోలుగుంట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జె. నాయుడుపాలెంనకు ఆర్టీసీ బస్సు సర్వీసు లేక విద్యార్థులు, గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక ఎంపీటీసీ సభ్యులు బోడాపాత్రుని జగది, నాయకులు బోడాపాత్రుని నరేశ్ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సూచనలపై ఆర్టీసీ అధికారులు నర్సీపట్నం డిపో నుంచి తూటిపాల వరకు వస్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసును జె.నాయుడుపాలెం వరకు పొడిగించారు. గురువారం నుంచి రోజూ ఉదయం, సాయంత్రం ఈ సర్వీసులు నడుపుతున్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

రావికమతం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గూగుల్ చాంపియన్ సర్టిఫికెట్ అందుకున్న మేడివాడ జడ్పీ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు బి.మహాలక్ష్మినాయుడును డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు, జిలా సహిత విద్య సమన్వయకర్త బి.శంకుతల ఆధ్వర్యంలో సన్మానించారు. చోడవరం లో గురువారం జరిగిన కార్యక్రమంలో మహాలక్ష్మినాయుడు మెమొంటో అందజేశారు. ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చోడవరం ఎంఈవో సింహాచలం పాల్గొన్నారు.

సారా, మద్యం ధ్వంసం


చోడవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 3,329కిలోల నల్లబెల్లం, 85 లీటర్ల నాటుసారాతో పాటు, 312 మద్యం, బీరు బాటిళ్లను గురువారం స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ హనుమంతు ఆధ్వర్యంలో సిబ్బంది ధ్వంసం చేశారు. జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. రాజశేఖర్, సీఐ కేవీపీ నాయుడు ఆదేశాల మేరకు మద్యవర్తుల సమక్షంలోవీటిని ధ్వంసం చేశారు.

నేడు పవిత్ర శుక్రవారం



మానవాళి కోసం జీసస్ ప్రాణత్యాగం చేసిన రోజు

క్రైస్తవులు సంతాప దినంగా పాటించే గుడ్ ఫ్రైడే



చోడవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మానవాళి పాపాల కోసం ఏసు క్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేసిన రోజును క్రైస్తవులు గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో గుడ్ ఫ్రైడేని బ్లాక్ ఫ్రైడే లేదా హోలీ ఫ్రైడేగా పిలుస్తుంటారు. ఏసు క్రీస్తు శిలువ వేయబడిన ఈ రోజును సంతాప దినంగా క్రైస్తవులు పాటిస్తారు. చర్చిలలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించడం, నాడు క్రీస్తును శిలువ వేసి తీవ్రంగా బాధించిన ఘటనలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుంటారు. శిలువపై ప్రాణాలు పోయే చివరి క్షణాల్లో సైతం అమ్మలారా నా కోసం ఏడవకుండి, మీ కోసం మీ బిడ్డల కోసం ఏడవండి అంటూ ఏసు క్రీస్తు మాట్లాడిన మాటలు ప్రతి క్రైస్తవుడి హృదయాన్ని తట్టి లేపుతాయి.

ప్రజలకు శాంతి, ప్రేమ, కరుణ, క్షమాగుణంపై ప్రజలకు శాంతి సందేశాలు ఇస్తున్న జీసస్ తీరు నచ్చని నాటి రోమన్ పాలకులు, ఆయనపై రాజ ద్రోహం, దైవదూషణ వంటి నేరాలను ఆపాదిస్తూ మరణశిక్ష విధిస్తున్నట్టు హుకుం జారీచేస్తారు. ఈ ఆదేశాల మేరకు నాటి రోమన్ సైనికులు జీసస్‌ను చిత్రహింసలకు గురిచేస్తూ పురవీధులుగా గుండా ఈడ్చుకుంటూ, శిలువను అతనితోనే మోయిస్తూ, బహిరంగంగా శిలువపై మేకులతో కొట్టి వేలాడ దీస్తారు. చిత్రహింసలు అనుభవిస్తూ శిలువపైనే జీసస్ కన్నుమూస్తారు. అనంతరం అతని

- ఏసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- మూడో రోజైన ఆదివారం జీసస్ పునరుత్థానం
- ఈస్టర్ సండే పేరుతో ఉత్సాహంగా పండుగ

భౌతికకాయాన్ని ఒక గుహలో ఉంచుతారు. జీసస్ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ మృతిచెందిన శుక్రవారం రోజును ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులంతా గుడ్ ఫ్రైడేగా పాటిస్తూ, అతని త్యాగాన్ని స్మరించుకుంటుంటారు. గుడ్‌ఫ్రైడేను బాధాతప్త హృదయాలతో, వేదనతో జరుపుకునే పవిత్రదినంగా చెప్పుకుంటారు. గుడ్‌ఫ్రైడే రోజున ప్రతి క్రైస్తవుడు చర్చికి వెళ్లి తన పాపాలను జీసస్ క్షమించాలని కోరుకుంటూ, ఏసుక్రీస్తు అనుభవించిన కష్టాలను స్మరించుకుంటూ ప్రార్థనలు చేస్తారు.

శ్రమదినాలు (లెంట్ డేస్)

దైవ కుమారుడైన ఏసు క్రీస్తు మరణం, పునరుత్థానం అద్వితీయమైన ఘట్టాలు. వాటిని స్మరించుకుంటూ... దైవ చింతనకు, సేవకు పునరంకితం కావడానికి ఉద్దేశించిన రోజులు... 'లెంట్ డేస్' లేదా 'శ్రమ దినాలు'. క్రీస్తు మరణానికి ముందు ఉండే నలభై రోజులను 'శ్రమదినాలు' అంటారు. ఏసు క్రీస్తు తనంతట తానుగా పట్టుబడి, రోమన్ సైనికుల ద్వారా శిలువ శిక్షకు గురి కాకవడానికి ముందు... 40 రోజుల పాటు ఎడారిలో ఉన్నాడు. తన తండ్రి అయిన దేవుణ్ణి ధ్యానిస్తూ ఉపవాస దీక్ష పాటించాడు. దానికి గుర్తుగా ఆ 40 రోజుల్లో క్రైస్తవులు ఉపవాసాలు చేస్తారు. ఒక్కపూట మాత్రమే ఆహారం తీసుకుంటూ ఉపవాస ప్రార్థనలు నిర్వహిస్తారు. కొందరు వారానికి ఒక రోజు పూర్తిగా ఉపవాసం పాటిస్తారు. ఈ దీక్షా కాలంలో నల్లని లేదా తెల్లని దుస్తులు ధరించి రోజూ ప్రార్థనల్లో నిమగ్నమై ఉంటారు. మద్యం, మాంసాహారాలకు, విందులకు, విహారాలకు దూరంగా ఉండి పూర్తిగా దేవుని మార్గంలోనే ఉండిపోతారు. దాన ధర్మాలు చేస్తూ, ఇతరుల పట్ల ద్వేష భావాన్ని తొలగించుకొని, స్నేహంతో, ప్రేమపూర్వకంగా ఉండడం లాంటి నియమాలను అనుసరిస్తారు. గుడ్‌ఫ్రైడే అనంతరం వచ్చే ఆదివారం ఈస్టర్ పండగతో ముగుస్తుంది.

జీసస్ పునరుత్థానానికి ప్రతీక ఈస్టర్ సండే

జీసస్‌ను శుక్రవారంనాడు శిలువ వేసి, చిత్రహింసలకు గురి చేయడంతో ప్రాణత్యాగం చేస్తాడు. రోమన్ సైనికులు ఆయన భౌతిక కాయాన్ని శిలువ వేసిన ప్రాంతానికి సమీపంలోని ఓ గుహలో సమాధి చేస్తారు. అయితే మూడవ రోజైన ఆదివారం జీసస్ ప్రాణాలతో పునరుత్థానుడవుతాడు. జీసస్ పునరుజ్జీవం పొందడాన్ని క్రైస్తవులు ఈస్టర్ పండుగగా భావిస్తూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. శిలువ వేసిన రోజున జీసస్ కష్టాలను తలచుకుంటూ వేదనతో గుడ్‌ఫ్రైడేను పాటించే క్రైస్తవులు.. ఒక రోజు విరామం అనంతరం వచ్చే ఆదివారంనాడు ఈస్టర్ పండగను జరుపుకుంటారు.

జీసస్ చివరి మాటలు

శిలువపై విపరీతమైన చిత్రహింసలు అనుభవిస్తూ జీసస్ పలికిన చివరి మాటలు క్రైస్తవులకు అత్యంత ప్రాధాన్యమైనవిగా ఉంటాయి. రోమన్ సైనికులు చిత్రహింసలు పెట్టడాన్ని చూసి తట్టుకోలేని మహిళలు రోదిస్తుండడం చూసిన జీసస్ నా కోసం ఏడవకండి, మీ కోసం మీ బిడ్డల కోసం ఏడవండి అని ఊరడించే పలుకులు క్రైస్తవుల హృదయాల్లో చెరగని శిలాక్షరాలుగా ఉంటాయి. 'తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు. కనుక వీరిని క్షమించుము' అంటూ తనను హింసిస్తున్న సైనికుల గురించి తన తండ్రికి నివేదిస్తూ జీసస్ పలికిన చివరి ఏడు పలుకుల్లో మొదటిది. అలాగే 'నేడు నీవు నాతో కూడా పరలోకంలో ఉంటావు. అమ్మా ఇదిగో నీ కుమారుడు. ఇదిగో నీ తల్లి. నా దేవా నా చెయ్యి ఎందుకు విడచితివి? నేను దాహంతో ఉన్నాను, సమాప్తమైనది. తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను' అంటూ ప్రాణాలు విడిచేముందు జీసస్ మాట్లాడిన ఈ మాటలను గుడ్‌ఫ్రైడే సందర్భంగా గుర్తు చేసుకుంటారు.

యువకుడి అనుమానాస్పద మృతి



అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన లీలామాధవ్

తుని రూరల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని పట్టణం ఎమ్మార్‌పేటలో యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం గ్రామానికి చెందిన రుత్తుల లీలా మాధవ్(23) కొద్దికాలంగా కేశవరంలోని ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల తుని పట్టణం ఎమ్మార్‌పేటలో అద్దెకి దిగిన ఇతను గురువారం సాయంత్రం అయినా గది తలుపులు తెరవలేదు. దీంతో ఇంటి యజమాని పరిశీలించగా లీలా మాధవ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెంది ఉండడాన్ని గమనించాడు. పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి సీఐ గీతా రామకృష్ణ, ఎస్‌ఐలు చేరుకుని పరిశీలించారు. పోలీసుల సమాచారంతో మృతుడి తల్లిదండ్రులు అక్కడకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుడు ఒక అమ్మాయితో ప్రేమలో ఉన్నాడని, పలుమార్లు హెచ్చరించినా పెడచెవిన పెట్టాడని, ఈ కారణంగానే తమ కొడుకు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తల్లిదండ్రులు తెలిపారు.

దివ్యాంగ బాలలకు ప్రభుత్వం అండ

- సంక్షేమ పథకాలతో భవిష్యత్తుకు భరోసా
- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు
- దివ్యాంగ బాలలకు ఉపకరణాల పంపిణీ



దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, పీవీజీకుమార్, మళ్ల సురేంద్ర

చోడవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ బాలల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు అన్నారు. గురువారం స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్ ఆవరణలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని భవిత కేంద్రాల పరిధిలోని దివ్యాంగ బాలలకు ఉపకరణాల పంపిణీ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దివ్యాంగులకు పింఛన్ల మొత్తం పెంచడంతోపాటు, బాలల చదువు, భవిష్యత్తు కోసం అమలు చేస్తున్న పథకాలు వారికి ఎంతో భరోసా ఇస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో పైకిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్, గవర కార్పొరేషన్ చైర్మన్లు పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర.. దివ్యాంగులభవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి వారి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు. డీఈవో గిడ్డి అప్పారావునాయుడు, పరవాడ ఎన్టీపీసీ సహకారంతో రూ.13 లక్షల విలువైన బోధనోపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త శకుంతల మాట్లాడుతూ, తొలివిడతగా 262 మంది దివ్యాంగ బాలలకు 23 బ్రెయిలీ కిట్లు, 9 మందికి బ్యాటరీ సైకిళ్లు, 8 మందికి రోలేటర్లు, 46 మందికి సీపీ చైర్లు, 13 మందికి ట్రైసైకిళ్లు, 12 మందికి వీల్‌చైర్లు, 73 మందికి వినికిడి యంత్రాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఏపీడీ డాక్టర్ జయప్రకాశ్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, ఎంఈవో సింహాచలం, ఎండీవో ఆంజనేయులు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ బండి నూకరత్నం, తహసీల్దార్ అంబటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి

- కలెక్టర్ విజయకృష్ణన్



మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశమందిరంలో గురువారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ తుహిన్‌సిన్హాతో కలిసి ఆమె సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం అట్రాసిటీ కేసుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేసేందుకు కేసుల దర్యాప్తు పూర్తి చేసి నిర్దేశించిన సమయంలోపు చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. కమిటీ సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో గౌరవంగా పోలీస్ అధికారులు మెలగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రాయితీ రుణాలను సత్వరమే అందిస్తామని, వారికి మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025 జనవరి నుంచి మార్చి నెలాఖరు వరకు 25 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, ఇందులో 23 కేసులకు గాను రూ. 34.25 లక్షలు పరిహారం అందజేశామని తెలిపారు. ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిర్ణీత సమయంలో చార్జిషీటు వేసి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో సత్యనారాయణరావు, డీఎస్పీలు విష్ణుస్వరూప్, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో 35.8 డిగ్రీల ఉష్ణోగ్రత

పాడేరు, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో ఎండ తీవ్రత ఎక్కువగానే ఉంది. గురువారం పాడేరులో 35.8, అరకులోయలో 35.5, కొయ్యూరులో 35.1, పెదబయలులో 34.9, డుంబ్రిగుడలో 33.5, జి.మాడుగులలో 33.4, చింతపల్లి, అనంతగిరిలో 32.7, ముంచంగిపుట్టులో 32.4, హుకుంపేటలో 32.3, జీకేవీధిలో 29.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మార్చురీలో సమస్యల కంపు!

... 5వ పేజీ తరువాయి

ముక్కు మూసుకుని భోజనం చేయాల్సి వస్తున్నదని వాపోతున్నారు.

ప్రతిపాదనల స్థాయి దాటని ఆధునికీకరణ

ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీ విభాగాన్ని గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. అధికారులు మార్చురీతో పాటు డయాలసిస్ విభాగం ఆధునికీకరణ కోసం రూ.3.8 కోట్లు, ఫ్రీజర్ల నిర్వహణ, కొత్త ఫ్రీజర్ల కొనుగోలుకు రూ.55 లక్షలతో అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. కానీ నిధులు మాత్రం విడుదల కాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినా పరిస్థితిలో ఎటువంటి మార్పులేదు. దీనిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావును 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి వివరణ కోరగా, మార్చురీ విభాగంలో దుర్భర పరిస్థితి, పనిచేయని ఫ్రీజర్ల గురించి ఎమ్మెల్యే, కలెక్టర్‌కు తెలియపరిచామని చెప్పారు. మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని, పరిపాలనపరమైన ఆమోదం లభించగానే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. మృతదేహాలను ఎక్కువ రోజులు భద్రపర్చాల్సి వస్తే విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలిస్తున్నామన్నారు.

'ఎలమంచిలి'లో క్యాంపు రాజకీయాలు

... 5వ పేజీ తరువాయి

ఆర్డీఓ ప్రిసైడింగ్ అధికారి హోదాలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు కమిషనర్ ఇప్పటికే ప్రకటించారు. మునిసిపల్ చట్టం ప్రకారం చైర్మన్/ చైర్‌పర్సన్‌లపై అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మంది మద్దతు తెలపాలి. 25 మంది కౌన్సిలర్లతోపాటు ఎక్స్‌అఫీషియో సభ్యునిగా వున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌తో కలిసి 26 మంది సభ్యులు ఉన్నారు. 2/3 వంతు ప్రకారం 17 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయాలి. అంతకన్నా ఒక్కరు తక్కువైనా సరే తీర్మానం వీగిపోతుంది. సమావేశం నిర్వహించాలంటే కోరం (2/3 వంతు మంది) హాజరుకావాలి. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లలో ముగ్గురు (చైర్‌పర్సన్ మినహా) మిగిలిన 19 మంది అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేశారు. అప్పటికి రమాకుమారికి ఆరుగురు (ముగ్గురు వైసీపీ, ఒకరు టీడీపీ, మరొకరు ఇండిపెండెంట్‌తోపాటు ఎమ్మెల్యే) మాత్రమే మద్దతుదారులు వున్నారు. దీంతో చైర్‌పర్సన్ రాజకీయ వ్యూహాలకు తెరతీశారు. ఆమె స్వయంగా రంగంలోకి దిగకుండా.. తనకు అత్యంత ఆప్తులైన వారికి బాధ్యతలు అప్పగించారు. అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేసిన వారితో రాయబారాలు సాగించారు. వారిలో ఎనిమిది మందిని తమవైపునకు తిప్పుకుని, ఇటీవల ఊటీ పంపించారు. మిగిలిన 11 మందిలో ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులు తమ శిబిరంలోకి వస్తారని చైర్‌పర్సన్ వర్గీయులు చెబుతున్నారు. మొత్తం మీద 17 లేదా 18 మంది సభ్యుల మద్దతు వుంటుందని భావిస్తున్నారు. ఇదే వాస్తవమైతే రమాకుమారి పదవికి ఎటువంటి ఢోకా లేదని స్థానిక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

క్రైం... crime news

భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్య



కృష్ణవేణి(ఫైల్ ఫొటో)

నర్సీపట్నం అర్బన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెట్టుపల్లిలో భర్త వేధింపులు భరించ లేక వివాహిత ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి రూరల్ సీఐ రేవతమ్మ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చెట్టుపల్లి గ్రామానికి చెందిన అధికారి రాజేశ్‌కు, రాజమహేంద్రవరం యర్రకొండ కాలనీకి చెందిన దాసరి కృష్ణవేణితో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. ఒకరు ఆరో తరగతి, మరొకరు మూడో తరగతి చదువుతున్నారు. రాజేశ్ మద్యానికి బానిసై ఏ పని చేయకుండా ఖాళీగా వుంటున్నాడు. కృష్ణవేణి ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది. కుటుంబ బాధ్యతలను రాజేశ్ పట్టించుకోకపోవడంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు స్కూల్లో పిల్లలను దించి రావడానికి రాజేశ్ బయటకు వెళ్లాడు. అప్పటికే భర్త వేధింపులతో జీవితంపై విరక్తి చెందిన కృష్ణవేణి.. చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. పిల్లలను స్కూల్‌లో విడిచిపెట్టి ఇంటికి వచ్చిన రాజేశ్.. ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతున్న భార్యను చూసి పెద్దగా ఏడుస్తూ కేకలు పెట్టాడు. దీంతో ఇరుగుపొరుగు వారు వచ్చి ఆస్పత్రికి తీసుకెళ్లడానికి కిందకు దించారు. అయితే అప్పటికే కృష్ణవేణి మృతిచెందడంతో రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ రేవతమ్మ, ఎస్‌ఐ సంఘటనా స్థలానికి వెళ్లి విచారించారు. కుమార్తె ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని కృష్ణవేణి తల్లి రమణమ్మ హుటాహుటిన ఇక్కడకు వచ్చింది. భర్త వేధింపుల కారణంగానే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

వ్యాన్ ఢీకొని లారీ డ్రైవర్ మృతి



మృతిచెందిన అప్పారావు

చీడికాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిబ్బపాలెంలో గురువారం సాయంత్రం ఆగివున్న లారీని వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా వున్నాయి.

విశాఖ జిల్లా అగనంపూడి నుంచి దిబ్బపాలెంలోని ఒక కోళ్ల ఫారానికి లారీలో తౌడు బస్తాలు తీసుకువచ్చారు. అయితే లారీ గ్రామంలోకి వెళ్లేందుకు వీలులేకపోవడంతో యూపీ పాఠశాల వద్ద డ్రైవర్ మట్టా అప్పారావు (49) నిలుపుదల చేశాడు. అనంతరం కిందకు దిగడానికి డోర్ తీస్తుండగా అదే మార్గంలో వస్తున్న వ్యాన్ బలంగా ఢీకొన్నది. దీంతో అప్పారావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ప్రమాదం గురించి స్థానిక ఎస్‌ఐ బి.సతీశ్‌కు ఫోన్ చేసి వివరణ కోరగా, ఇంతవరకు తమకు ఫిర్యాదు రాలేదని తెలిపారు.

వడ్డాది సబ్‌పోస్టాఫీస్‌లో రూ.67,855 చోరీ



పోస్టాఫీసులో పరిశీలిస్తున్న ఎస్‌ఐ

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాది సబ్‌పోస్టాఫీస్‌లో చోరీ జరిగింది. వీరవిల్లి అగ్రహారం రోడ్డులో ఉన్న పోస్టాఫీస్‌లోకి బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి రూ.67,855 నగదు అపహరించుకుపోయారు. గురువారం ఉదయం పోస్టాఫీస్‌కి వచ్చిన బ్రాంచి పోస్టు మేనేజర్ రాంబాబు, చెస్ట్‌బాక్స్‌లో నగదు అపహరణకు గురైనట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఎ.శ్రీనివాసరావు వెళ్లి విచారణ చేపట్టారు. బుధవారం విధి నిర్వహణలో ఉన్న బీపీఎం నాగేంద్ర, సిబ్బంది నుంచి వివరాలు రాబట్టారు. క్లూస్ టీమ్‌ని రప్పించి ఆధారాలు సేకరించారు.

తల్లిదండ్రులపై హత్యాయత్నం చేసిన కొడుకు అరెస్టు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గాంధీనగరం అంజయ్యకాలనీలో బుధవారం తల్లిదండ్రులపై హత్యాయత్నానికి పాల్పడిన కొడుకును గురువారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు ఎస్‌ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అంజయ్య కాలనీలోని ఇల్లపు నూకేశ్వరరావు, లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు ప్రతాప్‌సాయి (28) గత పదేళ్ల నుంచి చదువు మానేసి జులాయిగా తిరుగుతున్నాడు. బుధవారం ఉదయం నూకేశ్వరరావు భార్య లక్ష్మికి, కుమారుడు ప్రతాప్‌సాయికి టిఫిన్ తీసుకువచ్చారు. టిఫిన్ విషయంలో తల్లిదండ్రులతో ప్రతాప్‌సాయి గొడవ పెట్టుకున్నాడు. ఇనుప రాడ్డుతో తల్లిదండ్రులపై కొట్టి చంపేందుకు ప్రయత్నించాడు. తీవ్ర గాయాలకు గురైన తల్లిదండ్రులను స్థానికులు ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు ప్రతాప్‌సాయిని రైల్వేస్టేషన్ రోడ్డులో అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

బూడిద, మెటల్ తరలిస్తున్న నాలుగు లారీలు సీజ్

సబ్బవరం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): నిబంధనలను పాటించకుండా సబ్బవరం మీ దుగా బూడిద, నల్ల మెటల్‌ను తరలిస్తున్న నాలుగు లారీలను బుధవారం రాత్రి సీజ్ చేసి, నలుగురు డ్రైవర్లను అరెస్టు చేశామని సీఐ పిన్నింటి రమణ తెలిపారు. దీనికి సంబంధించి గురువారం ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బూడిద, నల్ల మెటల్‌ను పరిమితికి మించి లోడుతో పాటు, కేబిన్‌పై ఎటువంటి టార్పాలిన్‌లు కట్టకుండా లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. వాస్తవానికి పరవాడ నుంచి బూడి తరలించే భారీ వాహనాలు అనకపల్లి- లంకెలపాలెం రోడ్డుపై రాకపోకలు సాగించడానికి అనుమతి లేదు. బూడిద లారీలు అనకాపల్లి మీదుగా సబ్బవరం రాకపోకలకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. అది కూడా పరిమితి మేరకు లోడు, బూడిద జారకుండా, ఎగరకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బూడిద జారిపడడంతో వెనుక వెళ్లే వాహనాలు, ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నాలుగు లారీలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు.

వైసీపీకి మరో కార్పొరేటర్ గుడ్‌బై

- వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు ముత్తంశెట్టి ప్రియాంక లేఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరొక కార్పొరేటర్ గుడ్‌బై చెప్పేశారు. వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె, జీవీఎంసీ ఆరో వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక గురువారం లేఖ విడుదల చేశారు. జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి నేతలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీస్‌పై కౌన్సిల్ సమావేశం జరగడానికి రెండు రోజులు ముందు ఆమె వైసీపీని వీడడంతో ఆ పార్టీ నేతల్లో ఆందోళన పెరిగింది. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌లో కూటమికి ఆమె మద్దతుగా నిలుస్తారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో పాటు బెహరా భాస్కరరావు భార్య 92వ వార్డు కార్పొరేటర్ స్వర్ణలత, కోడలు, 91వ వార్డు కార్పొరేటర్ కుంచె జ్యోత్స్న వైసీపీని వీడి జనసేనలో చేరిపోయారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	104.00
లైవ్ ధర	124.00
విత్ స్కిన్	218.00
స్కిన్ లెస్	228.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	425
విజయనగరం	429
శ్రీకాకుళం	429